




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 | సంచిక : 3 | పేజీలు : 8+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | శుక్రవారం 22 ఆగస్టు 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda


## నోటీసులు సరైన విధానంలో ఇవ్వలేదు

### కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్లపై హైకోర్టులో వాదనలు

- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను రద్దు చేయాలని కోరుతూ కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్లు
- కేసీఆర్ తరపున వాదనలు వినిపించిన సుప్రీంకోర్టు న్యాయవాది ఆర్యామ సుందరం
- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదన్న కేసీఆర్ తరపు న్యాయవాది



**హైదరాబాద్ పెన్ పవర్:**కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను రద్దు చేయాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టు విచారణ జరిపింది. కేసీఆర్ తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది ఆర్యామ సుందరం వాదనలు వినిపించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని కోర్టుకు తెలిపారు. నోటీసులు సరైన విధానంలో ఇవ్వలేదని అన్నారు.కమిషన్ నివేదికను కేసీఆర్, హరీశ్ రావుకు ఇవ్వలేదని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. కమిషన్ సమర్పించిన నివేదికను ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని కోర్టుకు తెలిపారు. రాజకీయంగా బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్‌కు నష్టం చేకూర్చేలా ఈ నివేదికను రూపొందించారని ఆరోపించారు. ఈ నివేదికను వెబ్‌సైట్‌లోనూ వివరాలు 2లో..



# కాళేశ్వరం కుంభకోణంలో కేసీఆరే ప్రధాన సూత్రధారి

- ఏ పార్టీలో అయినా వర్గపోరు సహజమేనన్న కొండా సురేఖ
- మోదీ వివక్ష వల్లే రాష్ట్రానికి యూరియా కరవు అని ఆరోపణ
- వరంగల్‌ను వరద రహిత నగరంగా తీర్చిదిద్దుతామని హామీ



**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్, బీజేపీలపై తెలంగాణ మంత్రి కొండా సురేఖ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ రెండు పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టించేం దుకు విష ప్రచారం చేస్తున్నాయని ఆమె మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు ఉన్నాయంటూ విపక్షాలు చేస్తున్న ప్రచారాన్ని ఆమె తోసిపుచ్చారు. ఏ పార్టీలోనైనా వర్గపోరు సహజమేనని, సమయం వచ్చినప్పుడు అవి బయటపడతాయని, వాటిని అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. ప్రధాని మోదీకి మొదటి నుంచి తెలంగాణపై వివక్ష ఉందని, అందుకే రాష్ట్రానికి యూరియా కేటా యింపుల్లో అన్యాయం చేస్తున్నారని సురేఖ ఆరోపించారు. యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, రాష్ట్రం నుంచి గెలిచిన 8 మంది బీజేపీ ఎంపీలు కేంద్రాన్ని నిలదీయలేకపోతున్నారని విమర్శించారు. వారికి మోదీ భజనపై ఉన్న శ్రద్ధ రైతుల సమస్యలపై లేదని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన నివేదికతో గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి బట్టబయలైందని మంత్రి సురేఖ అన్నారు. ఈ కుంభకోణానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆరే ప్రధాన సూత్రధారి అని నివేదిక స్పష్టం చేసిందని ఆరోపించారు. నిజాలు బయటపడటంతో బీఆర్ఎస్ నేతలు కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ పిలుపునిచ్చిన ఓటు చోరీ ఉద్యమానికి దేశవ్యాప్తంగా విశేష స్పందన వస్తోందని, దొంగ ఓట్లతోనే బీజేపీ అనేక రాష్ట్రాల్లో గెలుస్తోందని ఆమె వివరాలు 2లో..

## బనకచర్ల మరో కాళేశ్వరం అవుతుంది

### ఏపీ మాజీ మంత్రి సంచలన వ్యాఖ్యలు



**పెన్ పవర్ డెస్క్:**ఏపీ కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి డీఎల్ రవీంద్ర రెడ్డి బనకచర్ల ప్రాజెక్టుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. చాలా కాలం తర్వాత మీడియా ముందుకు వచ్చిన ఆయన సీఎం చంద్రబాబును ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబుకు పేరు రావాలనే పోలవరం నుంచి బనకచర్ల ప్రాజెక్టు చేపట్టారని అన్నారు. పోలవరం బనకచర్ల మరో కాళేశ్వరం అవుతుందని అన్నారు డీఎల్. చంద్రబాబు రాజోలు నుంచి నీరు ఇస్తానని రూ. 3 వేల కోట్ల విలువైన హామీలు ఇచ్చారని అన్నారు. రాజోలుకు ఇచ్చే రూ. వెయ్యి కోట్లు లేనప్పుడు రూ.80 వేల కోట్ల బనకచర్ల ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు డీఎల్. రాష్ట్రంలో ప్రజలకు అవసరమైన పనులు ఏమీ జరగడం లేదని అన్నారు. అలగనూరు ప్రాజెక్టు గురించి ఒప్పుకుంటాము వివరాలు 2లో..

## ఉపరాష్ట్రపతి ఎన్నికతో బీఆర్ఎస్ బండారం బయటపడుతుంది




**హైదరాబాద్ పెన్ పవర్:** గురువారం ( ఆగస్టు 21 ) కరీంనగర్ డీసీసీ ఆఫీసులో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ బీఆర్ఎస్ పై ఘాటైన వ్యాఖ్యలు చేశారు మంత్రి పొన్నం ప్రభాకర్. సుదర్శన్ రెడ్డి సుప్రీంకోర్టు జడ్జిగా పని చేసిన వ్యక్తి అని.. ఆయనతో రాజ్యాంగపరమైన ఉపయోగాలు ఉంటాయనే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిర్ణయించామని అన్నారు. ఈ ఎన్నికతో బీఆర్ఎస్ బీజేపీ వెంబడి ఉంటుందా లేదా అన్నది తెలుస్తుందని.. సెప్టెంబర్ 9న బీఆర్ఎస్ బండారం బయటపడుతుందని అన్నారు పొన్నం. యూరియా అనేది కేంద్ర అధీనంలో ఉంటుందని.. తెలంగాణను వివక్షపూరితంగా బద్నాం చేయడానికి కేంద్రం ప్రయత్నిస్తుందని అన్నారు. తెలం గాణలో అనేక సంక్షేమం పథకాలు అమలు చేస్తున్నా.. బద్నాం చేయడానికి బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని మండిపడ్డారు మంత్రి పొన్నం. బీఆర్ఎస్, బీజేపి లు కలిసి కృత్రిమ యూరియా కొరత వివరాలు 2లో..



## ఒక్కడినే వస్తా.. ఒంటరిగా పోరాడతా

### 2026 ఎన్నికలపై విజయ్ సంచలన ప్రకటన..

- వచ్చే ఎన్నికల్లో అక్కడి నుంచి పోటీ చేస్తా: విజయ్
- అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేకు, టీవీకేకు మధ్య ప్రధాన పోటీ ఉంటుందని వ్యాఖ్య
- అసెంబ్లీ ఎన్నికల్లో విప్లవం సృష్టిస్తామన్న విజయ్
- మధురై ఈస్ట్ నుంచి పోటీ చేస్తానని ప్రకటన

**హైదరాబాద్ పెన్ పవర్::**ఒక్కడినే వస్తా.. ఒక్కడినే పోరాడతా.. అడవిలో నక్కలు, తోడేళ్లు, జంతువులు ఎన్నో ఉంటాయి.. కానీ సింహం ఒంటరిగా ఉంటుంది.. ఒంటరిగా పోరాడుతుంది.. ఇది.. నటుడు, తమిళగ వెట్రి కజగం (టీవీకే) పార్టీ అధ్యక్షుడు విజయ్ భారీ బహిరంగ సభలో ఉద్రూతలూగించిన డైలాగ్. పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత పెట్టిన రెండో మహానాడులో విజయ్ స్పీచ్ కు సభ దద్ధరిల్లిపోయింది. వచ్చే ఎన్నికల్లో ఏదో చేసేలా ఉన్నాడు.. అనుకునేలా గురువారం (ఆగస్టు 21) ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ సాగింది. తమిళగ వెట్రి కజగం పార్టీ రెండో మహానాడు తమిళనాడు మధురై జిల్లాలో లక్షలాది జనసందోహం నడుమ జరిగింది. ఈ సభకు దాదాపు 4 లక్షల మంది అభిమానులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ్ చేసిన స్టేట్ మెంట్స్ తమిళ రాజకీయాల్లో హీట్ పుట్టిస్తున్నాయి. తమకు బీజేపీ, డీఎంకే రెండూ శత్రువులేనని స్పష్టం చేశారు విజయ్. బీజేపీ ఐడియాలజీ పరంగా శత్రువైతే.. డీఎంకే రాజకీయ శత్రువు అని అన్నారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే వస్తానని.. పొత్తు కోసం ప్రయత్నించే వారికి క్లారిటీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో పోటీ డీఎంకేతోనేనని స్పష్టం చేశారు.


**పోటీ అక్కడి నుంచే:**

వచ్చే ఎన్నికల్లో తను ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారో ముందే ప్రకటించారు విజయ్. వివరాలు 2లో..

## పెట్రోల్, డీజిల్ ధరల భారం ప్రజలపై పడనివ్వం


- ప్రజలకు అందుబాటు ధరల్లో ఇంధనం అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- అంతర్జాతీయంగా ధరలు పెరిగినా దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గాయి
- ఎక్సైజ్ సుంకం తగ్గింపుతో వినియోగదారులకు ఊరట కల్పించాం
- ఇథనాల్ మిశ్రమంతో రైతులకు రూ.1.25 లక్షల కోట్లకు పైగా చెల్లింపులు
- విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేస్తూ ఇంధన భద్రతకు చర్యలు

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలోని ప్రతి పౌరుడికి అందుబాటు ధరల్లో ఇంధనాన్ని అందించడానికి, ఇంధన భద్రతను కాపాడటానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర పెట్రోలియం, వివరాలు 2లో..




## ముగిసిన పార్లమెంటు వర్షాకాల సమావేశాలు...

- వాడీవేడి చర్చలు, నిరసనల మధ్య ముగిసిన పార్లమెంటు సమావేశాలు
- 120 గంటలు జరగాల్సిన సభ కేవలం 37 గంటలు మాత్రమే జరిగిన సమావేశాలు
- అనేక బిల్లులకు ఆమోదం



**పెన్ పవర్ డెస్క్:**పార్లమెంట్ వర్షాకాల సమా వేశాలు వాడీవేడి వాగ్వాదాలు, అనూహ్య పరిణామాల మధ్య గురువారంతో ముగిశాయి. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్ ఆకస్మిక రాజీనామా, 'ఆపరేషన్ సిందూర్' పై ప్రధాని నరేంద్ర మోదీ–కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం వంటి కీలక పరిణామాలతో వివరాలు 2లో..

## రాంచందర్‌రావు సోయి లేకుండా మాట్లాడుతున్నారు



- తెలంగాణలో యూరియా కొరతకు కేంద్రమే పూర్తి కారణమన్న తుమ్మల
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకే ఈ కుట్ర అని ఆరోపణ
- సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తులను కేంద్రం పట్టించుకోలేదని మండిపాటు

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని రాష్ట్ర వ్యవసాయ వివరాలు 2లో..

## కుప్పకూలిన పాక్ ఆర్థిక వ్యవస్థ...

### పేదరికంలో 44.7 శాతం మంది



- తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న పాకిస్థాన్
- పేదరికంలో మగ్గుతున్న 44.7 శాతం జనాభా
- భారీగా పడిపోయిన తలసరి ఆదాయం, దేశ జీడీపీ
- రాజకీయ అస్థిరత, ద్రవ్యోల్బణమే ప్రధాన కారణాలు
- ఆందోళనకర స్థాయికి చేరిన నిరుద్యోగం, అసమానతలు
- విద్యా, వైద్య రంగాలపై ప్రభుత్వ వ్యయంలో భారీ కోత

**పెన్ పవర్ డెస్క్:**పాకిస్థాన్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. దేశ జనాభాలో దాదాపు సగం మంది, అంటే 44.7 శాతం ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువన జీవి స్తున్నారని ప్రపంచ బ్యాంకు తాజా నివేదికలో ఎ ెల్లడించడం అక్కడి దయనీయ పరిస్థితులకు అద్దం పడుతోంది. రాజకీయ అస్థిరత, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, పడిపోతున్న పారిశ్రామిక వివరాలు 2లో..



## మాదాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్..

### రూ.400 కోట్ల ప్రభుత్వ భూమి స్వాధీనం

- మాదాపూర్‌లోని జూబ్లీ ఎన్‌క్లేవ్‌లో భారీ కూల్చివేతలు
- రూ.400 కోట్ల విలువైన 16,000 చదరపు గజాల ప్రభుత్వ భూమి స్వాధీనం
- కబ్జాకు గురైన రెండు పార్కులు, రోడ్లకు విముక్తి
- ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు ఆధారంగా హైడ్రా చర్యలు
- కబ్జాదారులపై పోలీస్ కేసులు నమోదు చేస్తామని వెల్లడి

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్, మాదాపూర్‌లో ప్రభుత్వ భూములపై కన్నేసిన కబ్జాదారులకు హైడ్రా గట్టి షాక్ ఇచ్చింది. భారీ ఆపరేషన్ చేపట్టి, సుమారు రూ. 400 కోట్ల విలువైన అత్యంత ఖరీదైన ప్రభుత్వ భూమిని వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### షర్మిల మరోదారి వెతుక్కోవాల్సిందేనా?

# కాంగ్రెస్ లో కంఫర్ట్ గా లేరా?

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల పునరాలోచనలో పడ్డారా? కాంగ్రెస్ లో కొనసాగితే ఇక రాజకీయ భవిష్యత్ ఉండదని ఆమె ఒక క్లారిటీకి వచ్చినట్లు తెలిసింది. అందుకే అప్పుడప్పుడు అలా వచ్చి ఇలా వెళుతున్నారంటున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఎటు చూసినా కాంగ్రెస్ పార్టీకి రాజకీయ భవిష్యత్ లేదు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ కు దాదాపుగా నూకలు చెల్లినట్లే. అసలు ఓటు బ్యాంకు కూడా లేదు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు మొత్తం వైసీపీ అధినేత జగన్ కొల్లగొట్టుకుని వెళ్లిపోయారు. ఆ ఓటు బ్యాంకును తిరిగి సాధించడం మాత్రం జరిగే పని కాదు. ఒకవైపు అనాలోచితంగా రాష్ట్ర విభజన చేసిన కాంగ్రెస్ ను క్షమించకూడదని ప్రజల్లో బలంగా సెంటిమెంట్ నాటుకుపోయింది.

**ఓటు బ్యాంకు లేక...**

అదే సమయంలో జగన్ పార్టీకి దాదాపు పదేళ్ల నుంచి అలవాటుపడిపోయిన ఓటు బ్యాంకు తిరిగి కాంగ్రెస్ వైపునకు చూసే ఛాన్స్ లేదు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభజన చేసిన తర్వాత ఎన్ని మార్పులు చేసినా ఫలితం లేకుండా పోయింది. చివరకు వైఎస్ కుమార్తె అయిన షర్మిలను తెచ్చిపెడితే కనీసం కొన్ని సీట్లు అయినా రకపోతాయా? అని భావించి ఆమెకు పీసీసీ చీఫ్ పదవి ఇచ్చింది. అయితే గత ఎన్నికల్లో సేమ్ సీన్ రిపీట్ అయింది. షర్మిల కూడా పోటీ చేసి ఓటమి పాలు కావడంతో ఇక పార్టీ కేంద్ర నాయకత్వానికి కూడా ఆంధ్రప్రదేశ్ పై ఆశలు వదిలేసుకుంది. అందుకే పెద్దగా ఏపీ పాలిటిక్స్ ను పార్టీ నాయకత్వం పట్టించుకోవడం లేదని అంటున్నారు.

**కాంగ్రెస నాయకులు కూడా...**

రాహుల్ గాంధీ ఓటు చోరీ అంటూ దేశమంతా అన్ని రాష్ట్రాల పేర్లు ప్రస్తావిస్తున్నప్పటికీ ఏపీ పేరును ఎత్తకపోవడం ఇందుకు ఉదాహరణగా చూపుతున్నారు. మరొకవైపు వైఎస్ షర్మిల నాయకత్వంపై కూడా చాలా మంది నేతలలో ఉన్న అపోహలు తొలిగిపోయాయంటున్నారు. షర్మిల తన పదవిని అడ్డం పెట్టుకుని కేవలం తన సోదరుడు జగన్ పై విమర్శలు చేయడానికే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని, వ్యక్తిగత విభేదాలకే పెద్దపీట వేస్తున్నారని అంటున్నారు. అందుకే పార్టీలో సీనియర్ నేతలు హర్షకుమార్, చింతామోహన్ వంటి నేతలు కూటమి ప్రభుత్వంపై గళం విప్పాల్సి వస్తుందంటున్నారు. ఈ సమయంలో వైఎస్ షర్మిల వేరే దారి వెతుక్కోవాల్సిందేనా? అన్న అభిప్రాయం ఆమె అనుచరుల నుంచి వినిపిస్తుంది. కాంగ్రెస్ లో ఎన్నాళ్లున్నా ఇంతే పరిస్థితి అని వారు షర్మిలకు నచ్చచెప్పే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. మరి వైఎస్ షర్మిల ఏం నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

# ముగిసిన పార్లమెంటు వర్షాకాల సమావేశాలు...

- మొదటి పేజీ తరువాయి

సభ దద్దరిల్లింది. బీహార్ ఎన్నికల నేపథ్యంలో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)'కు వ్యతిరేకంగా విపక్షాల ఆందోళనలతో సమావేశాలు చివరి వరకు గందరగోళంగానే సాగాయి.

**ఈ సమావేశాల్లో చోటుచేసుకున్న ముఖ్యమైన పరిణామాలు ఇవి**

1. ఉపరాష్ట్రపతి రాజీనామా: ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా చేశారు. ఇంకా రెండేళ్ల పదవీకాలం మిగిలి ఉండగానే ఆరోగ్య కారణాలను చూపుతూ ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఆకస్మిక పరిణామం జాతీయ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది.
2. మోదీ–రాహుల్ మధ్య మాటల యుద్ధం: 'ఆపరేషన్ సిందూర్' అంశంపై లోక్‌సభలో ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్‌ను గుడ్డిగా నమ్ముతోందని మోదీ విమర్శించగా, ప్రభుత్వం భారత పైలట్ల సామర్థ్యాన్ని తక్కువ చేసిందని, కేవలం మోదీ ప్రతిష్ఠను కాపాడేందుకే ఈ ఆపరేషన్ జరిగిందని రాహుల్ గాంధీ ఆరోపించారు.
3. ఎస్ఐఆర్ పై విపక్షాల ఆందోళన: బీహార్ ఎన్నికల ముందు చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను వ్యతిరేకిస్తూ ఇండియా కూటమి పార్లమెంటు లోపల, బయట పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టింది. 'ఓట్ల దొంగతనాన్ని ఆపండి' (స్టాప్ వోట్ చోరీ) అంటూ బ్యానర్లు ప్రదర్శిస్తూ ఎన్నికల సంఘంపై తీవ్ర ఆరోపణలు చేసింది.
4. కీలక బిల్లులకు ఆమోదం: ఈ సమావేశాల్లో రాజ్యసభ 'ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ బిల్లు 2025'కి ఆమోదం తెలిపింది. ఈ బిల్లు ఆన్‌లైన్‌లో డబ్బుతో ఆడే ఆటలను, వాటి ప్రకటనలను నిషేధిస్తుంది. మరోవైపు, తీవ్రమైన నేరారోపణలపై 30 రోజులు నిర్బంధంలో ఉన్న ప్రధానులు, ముఖ్యమంత్రులు, మంత్రులు రాజీనామా చేయాలని నిర్దేశిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఓ కీలక బిల్లును ప్రవేశపెట్టారు.
5. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో దక్షిణాది పోరు: స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలిసారిగా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ, ఇండియా కూటములు రెండూ దక్షిణాది రాష్ట్రాల అభ్యర్థులనే బరిలోకి దింపాయి. ఎన్డీఏ తరఫున తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి తరఫున తెలంగాణకు చెందిన జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి పోటీలో నిలిచారు.
6. ఆరోపణలపై త్రిసభ్య కమిటీ: జస్టిస్ యశ్వంత్ వర్మపై వచ్చిన 'క్యాష్–ఎట్–హోమ్' ఆరోపణలపై విచారణకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఒక త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో సుప్రీంకోర్టు జడ్జి అరవింద్ కుమార్, మద్రాస్ హైకోర్టు చీఫ్ జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవ, సీనియర్ అడ్వొకేట్ పీవీ ఆచార్య సభ్యులుగా ఉన్నారు.
7. సభా పనితీరుపై స్పీకర్ అసహనం: విపక్షాలు ప్రణాళిక ప్రకారమే సభా కార్యకలాపాలకు అడ్డంకులు సృష్టించాయని స్పీకర్ ఓం బిర్లా విమర్శించారు. మొత్తం 120 గంటలు జరగాల్సిన సభ కేవలం 37 గంటలు మాత్రమే పనిచేసిందని ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశాల్లో లోక్‌సభ 12, రాజ్యసభ 14 బిల్లులను ఆమోదించాయి.

# ఉపరాష్ట్రపతి ఎన్నికతో బీఆర్ఎస్ బండారం బయటపడుతుంది

- మొదటి పేజీ తరువాయి

సృష్టించి రాక్షసానందం పొందుతున్నాయని అన్నారు.
ఆంధ్రప్రదేశ్ కి అధిక నిధులు ఇస్తే ఇక్కడి బిజేపి నాయకులు అడుగుతలేరని.. కాంగ్రెస్ ఎంపీలు కలిసి నిధుల కోసం కేంద్రానికి విజ్ఞప్తి చేసారని అన్నారు. యూరియా కొరత లేకుండా కేంద్ర మంత్రి బండిసంజయ్ చొరవ తీసుకోవాలని... బాధ్యత వహించాలని కోరారు మంత్రి పొన్నం. సంవత్సరానికి వచ్చే యూరియాలో అరవై శాతం మాత్రమే వచ్చిందని.. రైతులని కావాలనే పక్కదోవ పట్టించేందుకు పక్కాగా బిజెపి బిఆర్ఎస్ ప్లాన్ చేశాయని అన్నారు. యూరియా బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది, కానీ రాష్ట్ర ప్రభుత్వాన్ని టార్గెట్ చేసి బీజేపీ రాజకీయం చేస్తోందని అన్నారు మంత్రి పొన్నం. యూరియా కొరత విషయంలో బీఆర్ఎస్ మీడియా తమకి అనుకూలంగా ప్రచారం చేసుకుంటోందని అన్నారు. రైతులను రెచ్చగొట్టి రాక్షస ఆనందం పొందుతున్నారని.. క్యూ లైన్లు లేకున్నా చెప్పులు పెట్టించి ఫోటోలు, వీడియోలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి పొన్నం. రైతులు అధైర్య పడకండా ఉండాలని.. కేంద్రంతో మాట్లాడి సరిపడా యూరియా ఇప్పించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు పొన్నం.

# మాదాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్..

## రూ.400 కోట్ల ప్రభుత్వ భూమి స్వాధీనం

- మొదటి పేజీ తరువాయి

తిరిగి స్వాధీనం చేసుకుంది. శేరిలింగంపల్లి మండలం పరిధిలోని జూబ్లీ ఎన్‌క్లేవ్‌లో ఈ కూల్చివేతలు జరిగాయి. మొత్తం 16,000 చదరపు గజాల విస్తీర్ణంలోని అక్రమ కట్టడాలను హైడ్రా అధికారులు జేసీబీల సహాయంతో నేలమట్టం చేశారు. ఈ స్థలంలో కబ్జాకు గురైన 8,500 చదరపు గజాల విస్తీర్ణంలోని రెండు పార్కులు, 5,000 చదరపు గజాల రోడ్లతో పాటు, 300 గజాల ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన హోటల్ షెడ్లను కూడా తొలగించారు. 'ప్రజావాణి' కార్యక్రమానికి వచ్చిన ఒక ఫిర్యాదు ఈ భారీ ఆపరేషన్‌కు కారణమైంది. జూబ్లీ ఎన్‌క్లేవ్ లేఅవుట్‌లోని పార్కును జైహింద్ రెడ్డి అనే వ్యక్తి కబ్జా చేశారంటూ స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, ఆక్రమణలు నిజమేనని నిర్ధారించుకున్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు గురువారం ఈ కూల్చివేతలను చేపట్టారు. భూమిని స్వాధీనం చేసుకున్న అనంతరం, పార్కుల చుట్టూ అధికారులు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ప్రభుత్వ స్థలం అని తెలిపే బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ కబ్జాలకు పాల్పడిన వారిపై పోలీస్ కేసులు కూడా నమోదు చేయనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ లేఅవుట్‌కు 1995లో అనుమతులు రాగా, 2006లో ప్రభుత్వం దీనిని రెగ్యులరైజ్ చేసింది.

# ఒక్కడినే వస్తా..

## ఒంటరిగా పోరాడతా

- మొదటి పేజీ తరువాయి

మధురై ఈస్ట్ అసెంబ్లీ స్థానం నుంచి బరిలోకి దిగనున్నట్లు అనౌన్స్ చేశారు. మధురై జిల్లాలో ఉన్న పది స్థానాల్లో ఎక్కణ్నుంచైనా పోటీ చేస్తానని.. టీవీకే క్యాడర్ మిగతా 234 నియోజకవర్గాల్లో పోటీ చేయాలని.. టీవీకే కు ఓటు వేస్తే అది తనకు ఓటేసినట్లేనని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు.

**సీఎం స్టాలిన్ పై ఘాటు విమర్శలు:**

డీఎంకే అధ్యక్షులు, సీఎం స్టాలిన్ పై విజయ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తమిళనాడు ప్రజలను స్టాలిన్ మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో తప్పుడు హామీలు ఇచ్చి మహిళలను, ప్రభుత్వ ఉద్యోగులను, ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. 2026 ఎన్నికల్లో డీఎంకేను గద్దె దించాలని కేడర్ కు పిలుపునిచ్చారు.

**బీజేపీపై బ్లాస్ట్ అయిన విజయ్:**

ప్రధాని మోదీ, బీజేపీలపై విజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తమిళనాడు ప్రజల అవసరాలను, కష్టాలను అర్థం చేసుకోవడంలో బీజేపీ విఫలమైందని అన్నారు. %చీజుజు% వివాదం, మత్స్యకారుల సమస్యలు, ఇతర సమస్యలను తీర్చలేకపోయిందని అన్నారు. మరోవైపు ఏఐఏడీఎంకే పార్టీ ప్రస్తుత నాయకత్వం కారణంగా కేడర్ అసంతృప్తితో ఉందని మండిపడ్డారు. బీజేపీ కనుసన్నల్లో పార్టీని నడుపుతండటంతో కేడర్ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. ఎంజీ రామచంద్రన్ ఏర్పాటు చేసిన పార్టీ పరిస్థితి ఇలా కావడానికి కారణం ఆ పార్టీ నేతల అసమర్థతేనని విమర్శించారు.

**టీవీకే పార్టీ ప్రాధాన్యతలు ఇవే:**

టీవీకే ప్రాధాన్యతలేంటో చెప్పారు ఆ పార్టీ అధ్యక్షులు విజయ్. మహిళలు, బాలికలు, వృద్ధుల క్షేమమే తమ పార్టీ లక్ష్యమని అన్నారు. యువకులు, రైతులు, కూలీలు, మత్స్యకారులు, వయోవృద్ధులు.. ఇలా అందరి సంక్షేమం కోసం తాము అధికారంలోకి వస్తామని చెప్పారు.

# పెట్రోల్, డీజిల్ ధరల భారం ప్రజలపై పడనివ్వం

- మొదటి పేజీ తరువాయి

సహజవాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి స్పష్టం చేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల్లో తీవ్ర ఒడిదొడుకులు ఉన్నప్పటికీ, ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గాయని ఆయన గురువారం పార్లమెంటుకు తెలిపారు. లోక్‌సభలో అడిగిన ఓ ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. అంతర్జాతీయంగా ధరలు పెరిగినప్పుడు ఆ భారం వినియోగదారులపై పడకుండా కేంద్రం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని వివరించారు. ఇందులో భాగంగా 2021 నవంబర్, 2022 మే నెలల్లో రెండు విడతలుగా పెట్రోల్‌పై లీటరుకు రూ.13, డీజిల్‌పై రూ.16 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినట్లు గుర్తుచేశారు. దీనికి తోడు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వ్యాట్‌ను తగ్గించి ప్రజలకు మరింత ఊరటనిచ్చాయని తెలిపారు. ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు (ఓఎంసీలు) కూడా 2024 మార్చిలో పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు రూ.2 చొప్పున తగ్గించాయని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు 2022 జూన్‌లో బ్యారెల్‌కు 116 డాలర్ల గరిష్ఠ స్థాయికి చేరినా, దేశంలో ధరలను నియంత్రించగలిగామని మంత్రి తెలిపారు. 2021 నవంబర్‌లో ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.110.04 ఉండగా, ఇప్పుడు అది రూ.94.77కు, డీజిల్ ధర రూ.98.42 నుంచి రూ.87.67కు తగ్గిందని అన్నారు. 2025 ఏప్రిల్‌లో ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రూ.2 పెంచినప్పటికీ, ఆ భారాన్ని చమురు సంస్థలే భరించాయని, వినియోగదారులపై మోపలేదని ఆయన స్పష్టం చేశారు. ఇంధన భద్రత కోసం ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికలతో ముందుకు వెళుతోందని హర్దీప్ పురి అన్నారు. దేశీయంగా చమురు ఉత్పత్తిని పెంచడంతో పాటు ఇథనాల్ వంటి ప్రత్యామ్నాయ ఇంధనాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ (ఈబీపీ) కార్యక్రమం ద్వారా 2014–15 నుంచి ఈ ఏడాది జులై వరకు రైతులకు రూ.1,25,000 కోట్లకు పైగా చెల్లింపులు జరిగాయని, దీనివల్ల రూ.1,44,000 కోట్ల విలువైన విదేశీ మారక ద్రవ్యం ఆదా అయిందని వివరించారు. పెట్రోల్‌లో 10 శాతం ఇథనాల్ కలపాలన్న లక్ష్యాన్ని నిర్దేశిత గడువు కంటే ఐదు నెలల ముందే (జూన్ 2022లో) సాధించామని, 2025 జులై నాటికి ఈ మిశ్రమం 19.93 శాతానికి చేరిందని ఆయన వెల్లడించారు.

# రాంచందర్‌రావు సోయి లేకుండా మాట్లాడుతున్నారు

- మొదటి పేజీ తరువాయి

శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్రం ఉద్దేశపూర్వకంగానే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేసేందుకు యూరియా సంక్షోభాన్ని సృష్టిస్తోందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు యూరియా కేటాయింపుల విషయంలో కేంద్రం తీవ్ర వివక్ష చూపుతోందని తుమ్మల విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంపై గత కొన్ని నెలలుగా కేంద్రానికి ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. సమస్య తీవ్రతను వివరించేందుకు రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరితే, ప్రధానమంత్రి మోదీ అడ్డుకున్నారని ఆయన ఆరోపించారు. దేశవ్యాప్తంగా యూరియా ఉత్పత్తి నిలిచిపోయిందని, తమ చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే బీజేపీ నేతలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర బీజేపీ నేతలపైనా తుమ్మల తీవ్ర విమర్శలు చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారని అన్నారు. "బాధ్యతగల పదవిలో ఉన్న రాంచందర్‌రావు సోయి లేకుండా మాట్లాడుతున్నారు. ఇలాంటి మూర?పు మాటల వల్ల బీజేపీ ఎప్పటికీ బలపడదు" అని హితవు పలికారు. రైతులను అడ్డుపెట్టుకుని కొందరు రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని, చచ్చిన పార్టీకి ప్రాణం పోయాలని ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ నెలాఖరులోగా రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటాను వెంటనే విడుదల చేయాలని తుమ్మల కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూరియా సమస్యను కొందరు కావాలనే రాజకీయం చేస్తున్నారని, ఇలాంటి వారి పట్ల రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

## బనకచర్ల మరో కాళేశ్వరం అవుతుంది

- మొదటి పేజీ తరువాయి

కానీ ముందు రాజోలి గురించి ఎందుకు ఆలోచించలేదన్నారు డీఎల్. రిజర్వాయర్లలో నీళ్లు పెడితే సరిపోదు ఆయకట్టు అభివృద్ధి చెందాలని... రిజర్వాయర్లు నిండితే మీ ప్రాంతంలో చెరువులకు నీటిని నింపుతామని జీవో ఇవ్వాలన్నారు డీఎల్.

**ప్యారసెటమాల్ కరువు:**

రియల్ టైం గవర్నెన్స్ అంటే ఇంటి దగ్గర బల్బు పోతే అది పోయిందని చెప్పడం అని ఒక ఐఏఎస్ అధికారి అంటున్నారన్నారని ఎద్దేవా చేశారు. గిరిజన ప్రాంతాల్లో పారాసిటమల్ మాత్ర లేక చనిపోయిన పరిస్థితి వుందని... పారాసిటమాల్ మాత్ర ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందని అన్నారు. ఈ విషయం పై ప్రభుత్వానికి లేఖ రాశానని... మెయిల్ చేసినా కూడా స్పందన లేదని అన్నారు డీఎల్. ఆరోగ్యశాఖ మంత్రి గిరిజన ప్రాంతాల్లో తొంగి చూసిన పరిస్థితి కూడా లేదని అన్నారు డీఎల్.

**ఒక్క కొత్త పింఛన్ అయినా ఇచ్చారా:**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్క కొత్త పెన్షన్ కూడా మంజూరు చేయలేదని అన్నారు డీఎల్. 44 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యపై ధర్నా చేద్దామనుకున్నానని... సీఎం చంద్రబాబు నాయుడు ఒక ఊరిలో పెన్షన్ ఇవ్వడానికి వచ్చి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని అన్నారు డీఎల్. అసలైన వికలాంగుల పెన్షన్లు తీసేసి అనర్హుల పెన్షన్లు కొనసాగిస్తున్నారని... పెన్షన్లు కొనసాగించేందుకు బ్రోకర్లు కూడా ఉన్నారని మండిపడ్డారు డీఎల్. ఓట్లు వేసిన పాపానికి ప్రజలు రోజు ఎందుకు ఏడవాలని ఆయన ప్రశ్నించారు.

### కుప్పకూలిన పాక్

# ఆర్థిక వ్యవస్థ...

- మొదటి పేజీ తరువాయి

ఉత్పత్తి వంటి సమస్యలు దేశాన్ని ప్రమాదకర స్థితికి చేర్చాయి. ప్రపంచ బ్యాంకు 2025 నివేదిక ప్రకారం, రోజుకు 4.20 డాలర్ల (సుమారు రూ. 350) కంటే తక్కువ సంపాదిస్తున్న వారిని పేదలుగా పరిగణించగా, పాకిస్థాన్‌లో దాదాపు 44.7 శాతం మంది ఈ కేటగిరీలో ఉన్నారు. అంతకంటే దారుణమైన విషయం ఏమిటంటే, దేశ జనాభాలో 16.5 శాతం మంది, అంటే సుమారు 3.98 కోట్ల ప్రజలు తీవ్ర పేదరికంలో మగ్గుతున్నారు. వీరి రోజువారీ ఆదాయం 3 డాలర్ల (సుమారు రూ. 250) కంటే తక్కువగా ఉంది. గతంలో ఈ సంఖ్య కేవలం 4.9 శాతంగా ఉండగా, ఇప్పుడు ఒక్కసారిగా పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోంది. పాకిస్థాన్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ గణాంకాల ప్రకారం, దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతోంది. 2022లో 1,766 డాలర్లుగా ఉన్న తలసరి ఆదాయం, 2023 నాటికి 1,568 డాలర్లకు పడిపోయింది. అంటే, ఏడాది కాలంలో 11.38 శాతం క్షీణత నమోదైంది. ఇదే సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థ పరిమాణం కూడా 375 బిలియన్ డాలర్ల నుంచి 341.6 బిలియన్ డాలర్లకు తగ్గిపోయింది.

దేశంలో ద్రవ్యోల్బణం కూడా ప్రజలను తీవ్రంగా వేధిస్తోంది. ఈ ఏడాది జులైలో వార్షిక ద్రవ్యోల్బణం 4.1 శాతానికి చేరింది. ఇది 2024 డిసెంబర్ తర్వాత అత్యధిక స్థాయి కావడం గమనార్హం. ముఖ్యంగా ఆహార పదార్థాలు, ఇంధన ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్యుల కొనుగోలు శక్తి దెబ్బతింది. కుటుంబాలు భోజనం, విద్య, వైద్యం వంటి నిత్యావసర ఖర్చులను తగ్గించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. దీనికి తోడు ప్రభుత్వం కూడా తాజా బడ్జెట్‌లో విద్యపై 44 శాతం, వైద్యంపై నామమాత్రంగా జీడీపీలో ఒక శాతం మాత్రమే కేటాయించడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ప్రాంతీయ అసమానతలు కూడా ఈ సంక్షోభాన్ని మరింత జటిలం చేస్తున్నాయి. కరాచీ, లాహోర్, ఇస్లామాబాద్ వంటి నగరాలు అభివృద్ధి చెందుతుండగా, బలూచిస్థాన్, ఖైబర్ పఖ్తుంఖ్వా వంటి ప్రాంతాలు వెనుకబడిపోయాయి. ఈ అసమానత ప్రజలలో అసంతృప్తిని, సామాజిక అశాంతిని పెంచుతోందని 'పాకిస్థాన్ అబ్జర్వర్' పత్రికలోని ఒక కథనం విశ్లేషించింది.

## నోటీసులు సరైన విధానంలో ఇవ్వలేదు

- మొదటి పేజీ తరువాయి

అప్‌లోడ్ చేశారని, కేసీఆర్‌కు మాత్రం నివేదిక కాపీలు ఇవ్వలేదని అన్నారు. దీనిపై ప్రభుత్వానికి లేఖ రాసినా స్పందన రాలేదని ఆరోపించారు.

కమిషన్ నివేదికపై త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశామని ప్రభుత్వం తరఫు న్యాయవాది తెలిపారు. కమిషన్ నివేదిక ఆధారంగా 60 పేజీల నివేదికను రూపొందించినట్లు చెప్పారు. విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి నివేదిక వివరాలను తెలిపారని అన్నారు. అసెంబ్లీలో చర్చించేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తున్నట్లు అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి న్యాయస్థానానికి వివరించారు. ఇద్దరు పిటిషనర్లు కూడా అసెంబ్లీ సభ్యులుగా ఉన్నారని హైకోర్టుకు తెలిపారు. కోర్టుకు సమర్పించిన నివేదిక కాపీలు సరిగ్గా కనిపించడం లేదని, స్పష్టంగా కనిపించేలా ఉన్న కాపీలు సమర్పిస్తే తదుపరి విచారణ చేపడతామని సీజే స్పష్టం చేశారు.

# కాళేశ్వరం కుంభకోణంలో కేసీఆరే ప్రధాన సూత్రధారి

- మొదటి పేజీ తరువాయి

ఆరోపించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని కొండా సురేఖ తెలిపారు. నాలాల ఆక్రమణలే నగరం ముంపునకు గురవడానికి ప్రధాన కారణమని గుర్తించామని, వాటిని తొలగించేందుకు డీపీఆర్ సిద్ధం చేస్తున్నామని చెప్పారు. త్వరలోనే వరంగల్‌ను వరదలు లేని నగరంగా తీర్చిదిద్దుతామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికే అండగా నిలుస్తారని ఆమె స్పష్టం చేశారు.

# 1962 వెటర్నరీ అంబులెన్స్ భవ్య సంస్థ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

● ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ




**పాడేరు,పెన్ పవర్, ఆగస్టు 21:** మా సంస్థలో ఎవరు డబ్బులు ఎక్కువ ఇస్తే వారికే ఉద్యోగాలు ఇస్తామన్న చందంగా పశుసంవర్ధక శాఖ 1962 అంబులెన్స్ నిర్వహణ భవ్య సంస్థ %జూ% కిల్లారి రాజేష్, , %ఎ=% రవితేజ వ్యవహార శైలిపై తక్షణమే ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ: గతంలో 1962 పశుసంవర్ధక శాఖ %+ఖ% సంస్థ అంబులెన్స్ లో పేరవెట్లుగా, పైలట్లుగా రెండు సంవత్సరాల పైబడి ఉద్యోగం చేస్తున్న సమయంలో 1962 భవ్య హెల్త్ సంస్థ ప్రైవేట్ లిమిటెడ్ వారు టెండర్లు తీసుకున్న తర్వాత కొంతమందికి తేదీ 30ఏప్రిల్ 2025 నా, మీరు భవ్య సంస్థలో ఉద్యోగాలకు అర్హులు అని చెప్పి ఆఫర్ లెటర్ కూడా ఇచ్చారు. మూడు నెలల తర్వాత కాసులకు కక్కుర్తి పడి.50వేల రూపాయలు మాకు ఇవ్వాలి అప్పుడే ఉద్యోగం కంటిన్యూ చేస్తామని చింతపల్లి పెరవెట్ కి చెప్పటంతో ఆమె ఇవ్వకపోవడంతో కుంటి సాకులతో ఆమెకు మీకు క్వాలిఫికేషన్ లేదు డ్యూటీకి రావద్దు అని చెప్పారు. మరియు పెదబయలు అంబులెన్స్ పైలట్ గా పనిచేస్తున్న వ్యక్తిని ఏదో కారణాలు చూపించి డ్యూటీ నుండి వదిలించి వేరే వ్యక్తి దగ్గర డబ్బులు తీసుకుని పెదబయలు లో డైరెక్ట్ గా వచ్చి పైలట్ గా నియమించి కిల్లారి రాజేష్ వెళ్లిపోవడం జరిగింది. అల్లూరి జిల్లాలో 4 లొకేషన్ లో అందరూ ఒకే కాలేజ్ ఒక క్వాలిఫికేషన్ చదివిన వాళ్లు డ్యూటీలు మాత్రం కంటిన్యూ చేస్తున్నారు. డబ్బులు ఇవ్వకపోతే మాత్రం కుంటి సాకులతో ఉద్యోగాల నుండి తీసివేస్తున్నారు. విధంగ పెదబయలు అంబులెన్స్ గతంలో మంచిగా పని చేసే డ్రైవర్ ని తీసివేసి మరొక్క కొత్తగా ఒక డ్రైవర్లు జైనింగ్ చేసుకొనారు. అయితే ఆయన కూడా మానివేయడంతో నెల రోజులుగా బండి నిలిచిపోవడం జరిగింది. అదేవిధంగా చింతపల్లి కూడా నెలరోజులుగా బండి తిరగకపోవడంతో ఆదివాసి ప్రాంతంలో ఎమర్జెన్సీ సేవలు ఏవిధంగా భవ్య సంస్థ వాళ్లు ఇస్తున్నారో అర్థమవుతున్న పరిస్థితి ఉంది. ఆదివాసి ప్రాంతంలో మాకు ఎవరు అడుగుతారు అన్న పద్ధతిలో వ్యవహరిస్తున్నారని వారన్నారు. ఉదాహరణకు ఉండగా 1962 వెటర్నరీ అంబులెన్స్ పాడేరు, పెదబయలు, చింతపల్లి, అరకు , లొకేషన్ లో ప్రతి వెహికల్ కి ఒక డాక్టర్ ఉండవలసి ఉన్నప్పటికీ, పశువర్ధక శాఖ భవ్య సంస్థ %జూ% కిల్లారి రాజేష్, %ఎ=% రవితేజ వాళ్ళు మాత్రం ఎవరికి తెలియకుండా చక్కగా మేనేజ్ చేసుకుంటూ మాకు అడిగేది ఎవరు అన్న చందంగా భవ్య సంస్థలో పనిచేసే వాళ్ల వ్యవహరిస్తున్నారని, 1962 అంబులెన్స్ ప్రైవేటు అవసరాల నిమిత్తం ఎక్కడ ఉపయోగించారని కానీ %జూ% కిల్లారి రాజేష్ అనుమతిస్తే ఏమైనా చేయవచ్చు మాదిరిగా తయారైందని వారన్నారు. ఆదివాసి ప్రాంతంలో అమాయక ఆదివాసులకు ఉద్యోగాల పేరిట మోసం చేస్తున్న భవ్య కంపెనీ సంస్థ రాజేష్,రవితేజ లపై జిల్లా ఉన్నత స్థాయి అధికారులు జోక్యం చేసుకుని తక్షణమే చర్యలు తీసుకోవాలని, వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరి, ఆన్లైన్లో అనుమతులు

● జీకే వీధి సిఐ వరప్రసాద్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 21:**వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో మండపాల ఏర్పాటుకు సంబంధించి ఈసారి ఆన్లైన్ ద్వారా అనుమతులు తీసుకోవడం తప్పనిసరి అని జీకే వీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ తెలిపారు. వినాయక మండపాల అనుమతుల కోసం వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.దరఖాస్తు చేసిన అనంతరం, సంబంధిత పోలీస్ అధికారులు మండప స్థలాన్ని పరిశీలించి, క్యూఆర్ కోడ్ తో కూడిన ఎన్వోసీ (నిరభ్యంతర పత్రం)ను జారీ చేస్తారని వివరించారు.మండపాలను రోడ్లు మధ్యలో కాకుండా, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా,రోడ్ల పక్కన ఏర్పాటు చేయాలని సూచించారు.మండపాల వద్ద 24 గంటలు అందుబాటులో ఉండే వాలంటీర్లను నియమించాలని, అగ్ని ప్రమాదాలు, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా సమస్యాత్మక మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు.ఎన్వోసీ మంజూరుకు పోలీస్ శాఖ ఎటువంటి రుసుములు వసూలు చేయదు అని స్పష్టం చేశారు.వినాయక చవితిని ఇతర మతస్తులకు ఇబ్బంది కలగకుండా,సమన్వయంతో జరుపుకోవాలని, మండపాల నిర్వహణలో కమిటీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వినాయక ఉత్సవాల్లో అశ్లీల నృత్యాలు, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించడం నిషేధించబడిందని, ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించిన వారికి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం...!

● మర్రిపాలెం కళాశాల ప్రిన్సిపాల్ సుధా వెల్లడి



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 21:** మండలంలోనిమర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశం కొరకు ఇంటర్ లో ఉత్తీర్ణులైన విద్యార్థినుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె సుధా తెలియజేశారు. మర్రిపాలెం ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో బిఏ (ఎకనామిక్స్), బీకాం( కంప్యూటర్ అప్లికేషన్స్), బీ.ఎస్సీ ( ఫిజిక్స్,), బీ.ఎస్సీ (జూలజీ), బీ.ఎస్సీ (మ్యాథ్స్) గ్రూప్స్ కలవు.ఈ కళాశాల ఆవరణ లో ఉచిత హాస్టల్ సదుపాయం కలదు. కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉపన్యాసకుల బృందం చే బోధన చేయబడుతుంది. కావున ఇంటర్ ఉత్తరులైన విద్యార్థునులు పైన తెలిపిన గ్రూపులకు గాను ముందుగా ఓ ఎ ఎం డి సి వెబ్ సైట్ నందు ఆన్లైన్ లో ఈ నెల 20 నుండి 26 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా ప్రిన్సిపాల్ సుధా తెలిపారు.

# రేపే పాడేరు ఎమ్మెల్యే కొయ్యూరు రాక...!

● జడ్పీ గెస్ట్ హౌస్ లో కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 21 :** ఈ నెల 23న కొయ్యూరు పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు రానున్నట్లు వైసీపీ పార్టీ మండల అధ్యక్షులు బిడిజన అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... శనివారం వైసిపి కార్యకర్తలతో "బాబు షూరిటీ మోసం గ్యారంటీ" అనే కార్యక్రమం పై వైసిపి కార్యకర్తలతో జడ్పీ గెస్ట్ హౌస్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు అప్పారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, జెడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు ముఖ్య కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ గా డప్పాడి వెంకటరమణ ప్రమాణ స్వీకరణ

మాజీ ఎమ్మెల్యే, జానపద కళలు, సృజనాత్మక అకాడమీ చైర్మన్ పలువురు హాజరు





**పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 21:**కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత దాదాపుగా అన్నిరకాల కేటగిరీల సంస్థగతుల చైర్మన్ పదవులు, డైరెక్టర్ లు భర్తీ చేస్తూ వచ్చింది. అందులో భాగంగానే ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్లతో పాటు డైరెక్టర్ లను ప్రకటించిన విషయం తెలిసిందే...! వారి ప్రమాణ స్వీకరణ కార్యక్రమాలు ఇప్పటికే డివిజన్ లో ప్రారంభం కావడంతో అందులో భాగంగానే నేడు... అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు మండల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ గా డప్పాడి వెంకటరమణ ప్రమాణ గురువారం స్వీకరణ చేశారు. ఈ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే పాడేరు నియోజకవర్గం ఇంచార్జీ గిడ్డి ఈశ్వరి పర్యవేక్షణలో జరిగింది. ఆమె దగ్గరుండి అన్ని రకాల సహాయ సహకారాలు అందించి చైర్మన్ తో పాటు డైరెక్టర్ లైనా మర్రి కొండబాబు, వంపూరు రమేష్ లను కూడా ప్రమాణ స్వీకరణ చేసే ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ....పార్టీ కోసం, అహర్నిశలు కష్టపడి పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని , అనేక సంక్షేమ కార్యక్రమాలతో అలాగే అభివృద్ధి దిశగా ముందుకు దూసుకు పోయే విధంగా సాగుతుందని, శ్రీనిధి పథకం ద్వారా స్త్రీలకు కూటమి ప్రభుత్వం పెద్ద పీఠం వేసిందని అన్నారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, జానపద కళల మరియు సృజనాత్మక అకాడమీ చైర్మన్ వంపూరు . గంగులయ్య, బి సి సెల్ రాష్ట్ర ఉప అధ్యక్షులు గోవింద్ మాస్టర్, పాడేరు ఎం పి పి రత్న కుమారి, శివ కుమార్ (వైస్ ఎం పి పి) కిముడు కళ్యాణం, దొరబాబు, నాగేశ్వరరావు, రొబ్బి రాము, ఉషారాణి,పలువురు హాజరైనారు.

# అనధికార లే-అవుట్లు, అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలి

జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ





**పాడేరు, పెన్ పవర్,ఆగస్టు 21:** అనధికార లే-అవుట్లు, అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలని జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు. జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశాల మేరకు, పాడేరు ఐటిడిఎ సమావేశ మందిరంలో గురువారం ఉదయం టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ విభాగం మరియు పంచాయతీ రాజ్ %ఓ% గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు , ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు లే-అవుట్లు మరియు భవన నిర్మాణ అనుమతులు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని 43%గా గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి కొంతమంది అనధికార లే-అవుట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, గ్రామ పంచాయతీలలో అనుమతులు పొందకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వాటిని నియంత్రించడంలో పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్య వైఖరి అవలంభించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ల్యాండ్ కన్వర్షన్ చేయకుండా, నిర్దిష్ట ప్రమాణాలతో అంతర్గత రోడ్లు, డ్రైన్లు ఏర్పాటు చేయకుండా, సామాజిక అవసరాలకు లే అవుట్ మొత్తం స్థలంలో 10 శాతం స్థలం గ్రామ పంచాయతీలకు కేటాయించకుండా ఏర్పాటు చేసిన లే అవుట్ల పై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ విభాగం రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ చాముంతి , అసిస్టెంట్ డైరెక్టర్ శ్రావణి, డి.టి.సి. పి.ఓ రామానాయుడు పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు శిక్షణ ఇచ్చారు. గ్రామకంఠం భూములలో %+%o2 లేదా 9 మీటర్ల ఎత్తు వరకూ రెవెన్యూ భూములలో %+%o3 లేదా13 మీటర్ల ఎత్తు వరకూ భవన నిర్మాణాలు చేయవచ్చని, భవన నిర్మాణం చేపట్టే యజమానులు భవనం చుట్టూ సెట్ బ్యాక్స్ ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీలలో బిల్డింగ్ రెగ్యులేషన్ స్కీమ్ అమలులో లేదని, వాణిజ్య సముదాయాల నుండి నిర్దేశించిన ఫీజులు వసూలు చేయాలని సూచించారు. అనంతరం జిల్లా పంచాయతీ అధికారి చంద్ర శేఖర్, గ్రామ సచివాలయాల జిల్లా నోడల్ అధికారి పి. యస్. కుమార్, జిల్లా మలేరియా అధికారి తులసి, గ్రామీణ నీటి సరఫరా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరరావు మరియు %డీఏ% ఇంజనీర్ శ్రీనివాస్ తదితరులు ప్రజారోగ్యం, త్రాగునీటి సరఫరా, సచివాలయాల నిర్వహణ, పి4 పథకం , నెట్ వర్క్ అంశాలపై శిక్షణ ఇచ్చారు.

# మాజీ మంత్రి కన్నబాబు తండ్రికి వైఎస్సార్సీపీ నేతల శ్రద్ధాంజలి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 21:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయకర్త, మాజీ మంత్రివర్యులు కురసాల కన్నబాబు యొక్క తండ్రి కీర్తిశేషులు కురసాల సత్యనారాయణ మృతి పట్ల మూడు రోజుల కార్యక్రమం గురువారం వారి స్వగృహం నందు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు హాజరై ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి, గూడెం కొత్తవీధి వైసిపి నాయకులు, చింతపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జల్లి అలియా రాణి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ జల్లి సుధాకర్, వైసీపీ రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్, అల్లూరి సీతారామరాజు జిల్లా పార్టీ కోశాధికారి, దామనపల్లి సర్పంచ్ కుందరి రామకృష్ణ, పంచాయతీ వార్డు మెంబర్లు అంజనేయులు,వైసిపీ నాయకులు బోయిన వెంకట్ తదితరులు పాల్గొన్నారు.వారు అందరూ కురసాల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, కీర్తిశేషులు సత్యనారాయణ యొక్క ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు.



# గిరిజన సంక్షేమమం దిశగా ముందుడుగు. గిరిజన నిరుద్యోగులకు రుణాలు ద్వారా వాహనాలు ఇప్పించాలని ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాస్, మేనేజింగ్ డైరెక్టర్ మణికుమార్‌లను కోరిన

## మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 21:**విజయవాడ లో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఈరోజు ట్రైకార్ (%ు=×జూ=%) చైర్మన్ బోరగం శ్రీనివాస్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ మణికుమార్ ను ట్రైకార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమం కోసం రెండు సంస్థలు కలిసి చేపట్టవలసిన కార్యక్రమాలు, గిరిజన ఉపాధి అవకాశాల విస్తరణ, స్వయం ఉపాధి పథకాలు, సహకార రంగంలో బలోపేతం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. గిరిజనులకు మరిన్ని ఆర్థిక వనరులు అందే విధంగా, సమగ్ర అభివృద్ధి సాధించే దిశగా సంస్థల మధ్య సమన్వయం అవసరమని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు సహకరించి, కొత్త ప్రణాళికలను అమలు చేయాలని నిర్ణయించారు. గిరిజన నిరుద్యోగులకు రుణాలు ద్వారా వాహనాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు శోభకోట సర్పంచ్ శశి భూషణ్ నాయుడు ఆండీభ సర్పంచ్ సత్యనారాయణ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు బూత్ ఇంచార్జి లు రాంబాబు రవి కుమార్ తదితరులు ఉన్నారు.

# పాడేరు బి వి కె పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఆటల పోటీలో ప్రతిభ



**పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 21:**ఈనెల 14 15 తేదీలో పాడేరు బి వి కె పాఠశాల లో నిర్వహించిన ఆటల పోటీలో ప్రతిభ కనబరిచి అండర్ 17 లో కోకో లో మొదటి స్థానం, కబడ్డీ 2వ స్థానం బాల బాలికలు గెలుపొందారు. అలాగే వివిధ గేమ్స్ లో గెలుపొంది 17,18 ,19 తేదీలో విశాఖపట్నం లో నిర్వహించిన ఆటల పోటీలో కూడా చక్కటి ఆట నైపుణ్యం ప్రదర్శించి
ఆటలతో పాటు హై జంప్ లాంగ్ జంప్, రన్నింగ్ లో ఇన్నింగ్స్ సాధించి ఈనెల 24 న బెంగుళూరు లో జరిగే అండర్ 17 కబడ్డీ పోటీల్లో ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వై ఆచారి,కరస్పాండెంట్ టి బాబూరావు విలేఖర్లకు తెలిపారు. కాగా ఎంపికైన విద్యార్థులకుపాఠశాల సిబ్బంది అందరం అభినందనలు తెలిజేస్తున్నామని అన్నారు.

# మంచి గురువు - మంచి విద్యార్థులు







**గాజువాక పెన్ పవర్, ఆగస్టు 21:**
జీవీఎంసీ గాజువాక, నడుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా సేవలందించిన వై. నారాయణమూర్తి మరణం పూర్వ విద్యార్థులను కలచివేసింది. ఆయన మార్గదర్శకత్వంలో చదివిన 2001-02 బ్యాచ్ విద్యార్థులు గురువును స్మరించుకునే విధానంగా విశేషమైన సేవా కార్యక్రమం చేపట్టారు.గాజువాక వృద్ధాశ్రమంలో వృద్ధులకు బట్టలు, పళ్ళు, భోజనం అందజేసి విలువలు నేర్పిన గురువుకు ఇదే నిజమైన నివాళి అని విద్యార్థులు భావించారు. అంతేకాకుండా అనాధ పిల్లలకు పుస్తకాలు, పెన్నులు అందించి విద్య ప్రాధాన్యతను చాటిచెప్పారు.గురువు ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన చూపిన దారిలోనే మనమూ నడవాలని సంకల్పించుకున్నాం అని పూర్వ విద్యార్థులు తెలిపారు.
ఒక మంచి గురువు తీర్చిదిద్దిన విద్యార్థులు, సమాజానికి సేవ చేయడం ద్వారానే తనకు శ్రద్ధాంజలి ఘటించామని అన్నారు.ఇది గురువుకు లభించిన గొప్ప గౌరవం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో 2001-2002 బ్యాచ్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మాస శివరాత్రి పర్వదినాన మహేశ్వరుడికి ప్రత్యేక పూజలు



**గాజువాక : పెన్ పవర్, ఆగస్టు 21:**
మాస శివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయంలో తెల్లవారు జామున 05:00 గంటల నుంచి రుద్రాభిషేకం పూజలు ఘనంగా నిర్వహించారు.
మధ్యాహ్నం 12:30 నిమిషాలకు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగినది.ఈ అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన దాతలు కిరణ్ కుమార్ , సంతోష్ కుమార్ కుటుంబ సభ్యులు
ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఫిష్ అండ్ వెజిటబుల్ మార్కెట్ నూతన షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించిన గంటా





**భీమిలి, పెన్ పవర్, ఆగస్టు 21** :జీవీఎంసీ 3 వ వార్డులో రూ. 2.59 కోట్ల వ్య యంతో నిర్మించిన మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్, ఫిష్ అండ్ వెజిటబుల్ మార్కెట్ ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, మేయర్ పీలా శ్రీనివాసరావు గురువారం ప్రారంభించారు. ఫిష్ అండ్ వెజిటబుల్ మార్కెట్ లో 28 స్టాల్స్, షాపింగ్ కాంప్లెక్స్ లో 11 షాపులు నిర్మించారు. మార్కెట్ లోపల స్టాల్స్, షాపుల్లో సౌకర్యాలు ఎమ్మెల్యే, మేయర్ పరిశీలించారు. అనంతరం కోతకు గురవుతున్న భీమిలి బీచ్ ప్రాంతాన్ని.. శిధిలావస్థలో ఉన్న మున్సిపల్ చౌల్ట్రిని కూడా సందర్శించారు కార్యక్రమంలో భీమిలి వ్యవసా య మార్కెట్ కమిటీ చైర్మన్ కురుమిన రామ స్వామి నాయుడు, జోనల్ కమిషనర్ అయ్య ప్పనాయుడు, కార్పొరేటర్లు గంటా అప్పల కొండ, గాడు చిన్ని కుమారిలక్ష్మి, పీవీ నరసిం హం, లొడగల అప్పారావు, భీమిలి జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, కూటమి నాయకులు డి.ఎ.ఎన్. రాజు, గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర, గాడు అప్పలనాయుడు, తాత్రాజు అప్పారావు, కొప్పల రమేష్, కోరాడ రమణ, వై. అనీల్ ప్రసాద్, అక్కరమాని వెంకట్రావు, పిట్టా సురేష్, మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకట్రావు, పాసి త్రినాథరావు, చెట్టిపల్లి గోపీ, అప్పలరా ము, బోని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ద

# క్యాన్సర్ వ్యాధి పడిన వ్యక్తిని ఆదుకున్న ప్రభుత్వం



**గాజువాక: పెన్ పవర్, ఆగస్టు 21:**జీవీఎంసీ 75వార్డు తెలుగుదేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి చెందిన అనుబోజు సత్తిబాబు క్యాన్సర్ పేషెంట్ కు 10,000 రూ , 6 నెలలకు సరిపడా నిత్యవసర వస్తువులు ఇచ్చి ఆదర్శంగా నిలిచారు . గాజువాక ఎమ్మెల్యే,
ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా చొరవతో బాధితుడికి బాసటగా నిలిచారు.
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం 75 వార్డులో విజయవంతంగా చేపట్టిన సందర్భంగా, సీతానగరం గ్రామంలో 75వ వార్డు నాయకులకు అనుబోజు సత్తిబాబు అనే క్యాన్సర్ పేషెంట్‌లి పడుతున్న ఇబ్బందులు వారి దృష్టికి వచ్చింది.
ఈ సమస్య తెలుసుకున్న వార్డు నాయకులందరూ అతనికి 6 నెలలకు సరిపడా నిత్యవసర వస్తువులు, 10,000 రూ నగదును గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా వార్డు కమిటీ సభ్యులందరూ కలసి అందజేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి అడుగు కార్యక్రమం వలన నియోజవర్గంలోని గ్రామస్థాయి నుంచి సమస్యలు మా వద్దకు వచ్చాయని తప్పకుండా త్వరలోనే వాటికి పరిష్కారం చేస్తామని అలాగే ఈ రోజు 75 వ వార్డ్ నాయకులు చేసిన ఈ సేవా కార్యక్రమం చాలా ఆదర్శనీయమని తెలిపారు. వారికి వైద్య నిమిత్తం అయ్యే ఖర్చులను సీఎం రిలీఫ్ రూపంలో త్వరలోనే అందజేస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా తెలుగుయువత ప్రధానకార్యదర్శి మొల్లి పెంటిరాజు, 75వ వార్డు అధ్యక్షుడు నమ్మి అప్పారావు, ప్రధానకార్యదర్శి ములకలపల్లి పెంటయ్య, 75వ వార్డు క్లస్టర్ ఇంచార్జి ఉరుకూటి అప్పలరాజు, సీనియర్ నాయకులు ఉరుకూటి అప్పారావు, బొంగు రాజు, వంగలపూడి అప్పలరాజు, వార్డు పరిశీలకులు ఆరుగుల మణికుమార్, కణితి సన్యాసమ్మ, నమ్మి పుష్పలత, పెద్దాడ సరోజిని, నక్కా సింహాచలం, నక్కా గంగరాజు, మొల్లి నరసింహా రాజు, నమ్మి రాము, గోక్యాడ లక్ష్మణరావు, ఊరుకూటి ఎల్లాజీ తదితరులు పాల్గొన్నారు.

# 87వ వార్డులో మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించండి

## 12ఎండీ ట్రీట్మెంట్ వద్ద నిరసన తెలిపిన వార్డ్ ప్రజలు




**గాజువాక పెన్ పవర్, ఆగస్టు 21:**87వ వార్డ్ పరిధిలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని వార్డ్ ప్రజలు 12 ఎమ్ డి ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి వార్డు అధ్యక్షుడు సాగి విజయరామరాజు మాట్లాడుతూ 86, 87 వార్డు లకు 12 ఎండీ ప్లాంట్ నుండి ప్రజలకు మంచిటి సర్పరా అవుతుందని, ఈ ప్లాంట్ నిర్మించె సమయానికి రెండు వార్డులు కలిపి 30 వేలు జనాభా ఉన్నారని, ఇప్పుడు ఆ జనాభా 60 వేలకు పెరిగారని, 86,87 చుట్టు ప్రక్కల ఉన్న అపార్ట్మెంట్లు, చిన్న చిన్న కర్మాగారాలకు అప్పుడు అమర్చిన మోటార్ల ద్వారా ఈ ప్లాంట్ నుండి నీటి సరఫరా చేయడం జరుగుతుందని. దీనివల్ల ప్రజలకు మంచినీరు అందక చాలా ఇబ్బంది పడుతున్నారని వినియోగం పెరిగింది కాబట్టి తక్షణమే ఈ 12 ఎండీ ప్లాంట్ కు ఆనుకొని మరో ప్లాంట్ ను నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ హాస్పిటల్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ రాజన్ రాజు, సీనియర్ నాయకులు పావాడ రమణమూర్తి, డీవీ అప్పారావు,కణితి ఈశ్వరరావు, దాలయ్య, జాన్ రమేష్, కడుపుట్ల శ్రీను, ఏటీయన్ మూర్తి, కర్రి కృష్ణ,కళ్యాణ్ చక్రవర్తి,సుందర్ సునీల్, సింహారి,సంద్రాన రాజేష్ , తిరుమల నగర్ అసోసియేషన్ సభ్యులు, సిద్ధార్థ నగర్ అసోసియేషన్ సభ్యులు, టీ జీ ఆర్ నగర్ కాలనీ సభ్యులు మరియు వార్డ్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యూరియా కొరతపై స్పందించిన స్పీకర్



**నర్సీపట్నం, పెన్ పవర్ ( ఆగస్టు 21)** :నర్సీపట్నం నియోజకవర్గ రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరత సమస్యపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు సత్వర చర్యలు చేపట్టారు. రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు స్పీకర్ స్వయంగా సమగ్ర విచారణ జరిపి నిజంగానే యూరియా కొరత ఉన్నట్లు తేల్చారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్‌తో పాటు వ్యవసాయ శాఖ జిల్లా అధికారులను సంప్రదించి పరిస్థితులపై వివరాలు సేకరించారు. అనంతరం ముఖ్యమంత్రి కార్యాలయం ప్రిన్సిపల్ సెక్రటరీకి ఫోన్ చేసి, అనకాపల్లి జిల్లాకు అత్యవసరంగా అదనంగా 3,000 టన్నుల యూరియా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుతో కూడా ఈ సమస్యపై స్పీకర్ మాట్లాడారు.
ఈ చర్యల ఫలితంగా త్వరలోనే రైతులకు అవసరమైనంత యూరియా జిల్లాకు రానుందని, రైతుల సమస్యలు తక్షణమే పరిష్కారమవుతాయని స్పీకర్ అయ్యన్నపాత్రుడు రైతులకు భరోసా ఇచ్చారు. ఇక యూరియా ధరపై కూడా ప్రత్యేకంగా స్పందించిన ఆయన, అసలు ధర కంటే 30 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ఇటువంటి అక్రమాలు జరిగితే రైతులు వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్న నర్సీపట్నం రైతులకు త్వరలోనే ఊరట లభించబోతోందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు.

# పాడేరు లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పీ. వి. ఎన్.మాధవ్ సారధ్యం పర్యటన విజవంతం





గిరిజనులకు అత్యుత్తమ స్థానం ఇచ్చిన పార్టీ బిజెపి పి. వి. ఎన్. మాధవ్

**పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 21:** రాష్ట్ర అధ్యక్షుడిగా చేపట్టిన తర్వాత సారథ్యం అనే కార్యక్రమానికి మొదటిసారి వచ్చిన ఆయనకు కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. సారాధ్యం కార్యక్రమంలో ముందుగా గిరిజన విప్లవ వీరులు గాం గంటం దొర. అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిచారు. గిరిజనుల ఆరాధ్య దైవం మొదకొండమ్మ ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి గుడినుండి వందలమంది కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం మీడియతో మాట్లాతు కొత్తగా ఏర్పడిన జిల్లా కు అల్లూరి పేరు పెట్టాలని ముందుగా మేమే కోరం ఆ కళా సహకారమైంది..అల్లూరి సీతారామరాజు గిరిజనులతో కలిసి బ్రిటిష్ వారితో అనితరసాద్యమైన పోరాటం చేశారు. గిరిజనులకు నిత్యస్ఫూర్తి ప్రధాత అల్లూరి.. తో పాటు గిరిజనులను ఏకతాటిపై తీసుకోచ్చిన ఘనత గాం ఘంటందొర గారిది ఆయన నెత్రుత్యం లో గిరిజన పోరాటాయేధులు అనేక మంది పోరాటాలు చేశారు.విప్లవం అణిచివేత లో భాగంగా బ్రిటీష్ వారు సుమారు 236మంది విప్లవ కారులని అరెస్ట్ చేశారురాని వీరిలో 14 మందిని అతిక్రూరంగా కాలపని అనే జైల్ లో పెట్టి చిత్రహింశాలకు గురిచేశారు. వీరిలో అల్లూరి ఒక్కరు తప్ప మిగత వారు గిరిజనులని ప్రపంచానికి తెలియదన్న విషయం నేటితారాలు తెలుసుకోవాలి.దేశ స్వతంత్ర కోసం పోరాటం చేసిన వీరుల్లో గంటం దొర తోపాటు మల్లు దొర పండుపడల్. మర్రి కామయ్య, బిర్స ముండా లాంటి వీరులు ఎంతోమంది స్వాతంత్రం కోసం అమరులయ్యారు.అందుకే ఆ ఉద్యమకారుల స్పూర్తితో అల్లూరి.. జిల్లా నుండి సారధ్యం కార్యక్రమం ప్రారంభించే ముందు గిరిజన విప్లవీరులను స్మరించుకుని ముందుకు సాగుదామనే ముఖ్య ఉద్దేశంతోనే ఆ మహనీయులను నివాళులు అర్పించి ప్రారంభించమని తెలియజేశారు. గిరిజనులకు అన్నివిధాలా సంక్షేమ. అభివృద్ధి ఫలాలు అందేలా బిజెపి చర్యలతీసుకుంటుంది . అందులో భాగంగానే దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపతి ముర్ము ను రాష్ట్ర పతిని చేసి గిరిజనుల స్థానాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళాం. గిరిజనులకు న్యాయం చేసే పార్టీ ఏదైనా ఉందంటే అది బిజెపినే నాని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి సంఘటన మంత్రి మధుకర్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు తపన చౌదరి. దయాకర్ రెడ్డి. జాతీయ కౌన్సిల్ సభ్యులు కురుస ఉమామహేశ్వరరావు. ట్రైకర్ డైరెక్టర్ కూడా కృష్ణారావు. మటన్ శాంత కుమారి శాంత కుమారి. జిల్లా నాయకులు పాల్గొన్నారు.



## తోకరాయి గ్రామాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన సర్పంచ్ నడిగట్ల రాజు

● దారకొండను మండల కేంద్రంగా ప్రకటించాలని గ్రామస్థుల విజ్ఞప్తి





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 21:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దారకొండ పంచాయతీ పరిధిలో గల తోక రాయి గ్రామాన్ని సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్ సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ నడిగట్ల రాజు సబ్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.

గత సంవత్సరం సెప్టెంబరు నెలలో వచ్చిన తీవ్ర తుపాను కారణంగా భారీ నష్టం చవిచూసిన దారకొండ పంచాయతీ పరిధిలోని తోకరాయి, నిమ్మచెట్టు గ్రామాల్లో పునరావాసం కల్పించి, ఆర్థిక సాయాన్ని అందించాలంటూ గ్రామ సర్పంచ్ నడిగట్ల రాజు సబ్ కలెక్టర్ సౌర్య మన్ పటేల్ కి వినతిపత్రంలో కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తోకరాయి, కమ్మరితోట, కొంగపాకల, డి. కొత్తూరు, పెటిరై గ్రామాల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉన్నదని, వెంటనే ఉపాధ్యాయులను నియమించాల్సిందిగా కోరారు. అలాగే తుపాను ప్రభావంతో పూర్తిగా దెబ్బతిన్న చిన్నగంగవరం, నిమ్మచెట్టు బ్రిడ్జిలను వెంటనే పునర్నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.అదే విధంగా,ఆర్ వి నగర్ నుండి పాలగెడ్డ వరకు ప్రధాన రహదారి పనులు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.సీలేరు విద్యుత్ కేంద్రం నుండి దారకొండ, దుప్పులవాడ, గుమ్మిరేవుల, గాలికొండ, అమ్మవారి దారకొండ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా చేయాలని కోరారు.ముఖ్యంగా, దారకొండ, గుమ్మిరేవుల, సీలేరు, దుప్పులవాడ, గాలికొండ, అమ్మవారి ధారకొండ పంచాయతీలను కలుపుకొని దారకొండను మండలకేంద్రంగా ప్రకటించాలని సర్పంచ్ నడిగట్ల రాజు వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు,ఎంపిటిసి మాడి రామన్న,వీఆర్ఓ సత్యనారాయణతో పాటు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చాపరాయి జలవిహారి లో వాహనాల పార్కింగ్ కు పాట నిర్వహించాలి.



**డుంబ్రిగుడ, పెన్ పవర్, ఆగష్టు 21:**పర్యాటక కేంద్రమైన చాపరాయి జలపాతం లో వాహనాల పా ర్కింగ్ టికెట్ వసూళ్లకు టెండర్ పాట నిర్వహించాలని వైసీపీ పోతంగి పంచాయతీ అధ్యక్షుడు కె విజయదశమి డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో చాపరాయి జలపాతం పర్యాటకుల ప్రవేశ రుసుములకు టెండర్ పాట నిర్వహించడం వల్ల పంచాయతీకి నిధులు వచ్చేదని చెప్పారు. ఐటిడిఏ తీసుకోవడం వల్ల పంచాయితీకి నిధులు రావడంలేదని. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి చాపరాయి జలపాతంలో వాహనాల పార్కింగ్ వసూళ్లకు టెండర్ పాట నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## పుష్ప స్టయిల్లో గంజాయి స్మగ్లర్ల కొత్త వ్యూహం

భగ్నం చేసిన నర్సీపట్నం పోలీసులు



**నర్సీపట్నం, పెన్ పవర్ ( ఆగస్టు 21) :**సినిమా స్టైల్లో డ్రైవర్ సీటు కింద రహస్య అర సృష్టించి గంజాయి స్మగ్లర్లు కొత్త ట్రిక్‌తో ప్రయత్నించినా, నర్సీపట్నం పోలీసులు వారి ప్లాన్‌ను చిత్తు చేశారు. నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మీడియా సమావేశంలో డీఎస్పీ పి. శ్రీనివాసరావు వివరాలు వెల్లడించారు. ఒడిశా రాష్ట్రం మల్కనగిరి జిల్లా నుండి కర్ణాటకకు గంజాయి రవాణా అవుతుందనే స్పష్టమైన సమాచారం ఆధారంగా నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్. రేవతమ్మ, రూరల్ ఎస్ఐ పి. రాజారావు, గొలుగొండ ఎస్ఐ రామారావు బృందం రిట్టవాణిపాలెం వద్ద వాహనాలను తనిఖీ చేశారు.

ఈ క్రమంలో ఏపీ 28 ఏజెడ్ 1635, కేఏ 19 ఎంక్యు 3648 నెంబర్లు కలిగిన కార్లను శోధించగా, ఎవరికీ ఎటువంటి అనుమానం రాకుండా డ్రైవర్ సీటు కింద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గూఢ అరణంలో 60 కిలోల గంజాయి బయటపడింది. ఈ స్మగ్లింగ్ ముఠాకు చెందిన ప్రధాన నిందితులు కర్ణాటక రాష్ట్రానికి చెందిన మహమ్మద్ నిజాముద్దీన్, సంతోష్, నయీం, సిద్ధేష్, అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం చెందిన వంతల బుజ్జిబాబు, వంతల కార్తీకేయ, ఒడిశాకు చెందిన హరిఖరతో పాటు పైలట్‌గా వ్యవహరించిన మరో వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు డీఎస్పీ తెలిపారు.

పట్టుబడిన రెండు కార్లు, ఒక బైక్ కలిపి మొత్తం ఆస్తి విలువ సుమారు రూ. 36 లక్షలుగా ఉందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ

గంజాయి స్మగ్లర్లు ఎంతటి కొత్త మార్గాలను అవలంబించినా, పోలీసులు అప్రమత్తంగా ఉన్నారు. నేరస్థులపై కఠిన చర్యలు కొనసాగుతాయి అని స్పష్టం చేశారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన పార్టీ నాయకులు గొర్లె వీర వెంకట్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 21:**రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పాడేరు పర్యటన సందర్భంగా జానపద కళలు మరియు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్యతో కలిసి జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాధవ్‌కు దుస్సాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం గూడెం కొత్త వీధి మండల అభివృద్ధిపై దృష్టిసారించి, ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. మండల ప్రజల అభివృద్ధి, సౌకర్యాల పెంపునకు కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని అందించేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీ కనీస వేతనం రూ.300 వచ్చేలా చూడండి



సిబ్బందికి పిడి విద్యాసాగర్ సూచన

**కొయ్యూరు, పెన్ పవర్ ఆగష్టు 21 :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనిచేసే వారికి కనీస వేతనం రూ.300 వచ్చేలా చూడాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. గురువారం మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పిడి విద్యాసాగర్ మాట్లాడుతూ... మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో జరుగుతున్న పనులను గూర్చి అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉపాధి కూలీలుకు 307రూపాయులకు గల టాస్క్ ఇచ్చి, కనీస వేతనం 300 వచ్చేలా పని చేయించాలని సిబ్బందికి సూచించారు. అలాగే మండలంలో జరిగిన పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాదరావు, ఏపీ డి సీతయ్య, ఏపీవోలు అప్పలరాజు, రాజవొమ్మంగి ఏ పీ ఓ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## దారకొండను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఆరు పంచాయతీల ప్రజల డిమాండ్



ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజుకు వినతిపత్రం

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్ట్ 21:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో గల దారకొండ గ్రామాన్ని కొత్త మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఐదు పంచాయతీల ప్రజలు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజును మర్యాదపూర్వకంగా కలసి వినతిపత్రాన్ని అందజేశారు. పాడేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. దారకొండ, గాలికొండ, గుమ్మిరేవుల, సీలేరు, దుప్పులవాడ, అమ్మవారి దారకొండ పంచాయతీల ప్రజలు కలిసి ఈ వినతిని తెలియజేశారు. ప్రస్తుతం గూడెం కొత్త వీధి మండల కేంద్రంగా ఉన్నదని, అక్కడికి చేరాలంటే సుమారు 50-60 కిలోమీటర్ల దూరం ఘాటి మార్గంలో ప్రయాణించాల్సి వస్తోందని వారు పేర్కొన్నారు. ఈ మార్గంలో రవాణా, రహదారి సౌకర్యాల లోపం వల్ల ప్రజలు ఆరోగ్య సేవలు, విద్య, ప్రభుత్వ కార్యాలయాల పనులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు.దారకొండను మండల కేంద్రంగా ప్రకటిస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, ఇతర ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువవుతాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు గారి మద్దతు కోరారు.ఈ కార్యక్రమంలో సీలేరు సర్పంచ్ దుర్జో, గుమ్మిరేవుల సర్పంచ్ కమలమ్మ, దుప్పులవాడ సర్పంచ్ కుమారి, టీడీపీఎస్ సి సెల్‌కి చెందిన రాము, జనసేన పార్టీకి చెందిన బాలు, సిపిఐ నాయకులు విష్ణుమూర్తి, పిసా కార్యదర్శులు మార్క్ రాజు, ధర్మ రాంబాబు, జగన్, బీజేపీకి చెందిన ముంది తదితరులు పాల్గొన్నారు. అలాగే ఈ వినతిపత్రాలను డిఆర్ డి ఓ పద్మాలత, ఐటీడీఏ పీఓ అభిషేక్ గౌడ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, మాజీ టీడీపీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, జానపద కళలు మరియు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్య, జిల్లా పోలీసు ఎస్పీ కార్యాలయాలకూ సమర్పించారు.


## అంతర పంటలతో రైతుల కు అధిక ఆదాయం.




జట్టు ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్,ప్రహరాజ్.

**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 21.పెన్ పవర్.**మండలంలోని చిన గీసాడ పంచాయతీ గద్రజోల గ్రామంలో అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో,జట్టు సంస్థ పర్యవేక్షణలో అమలు జరుగుతున్నపలు కార్యక్రమాలను జట్టు ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.ప్రహరాజ్ మరియు బడి నుండి పొలంబడి సిలబస్ కన్సల్టెంట్,తుంబలి శివాజీ కలిసి రైతు,కిల్లక సీతారాం అంతర పంటల క్షేత్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండ్ల తోటల్లో అంతర పంటలుగా పసుపు,అల్లం,పైనాపిల్,రాగులు,కర్రపెండలం,జొన్న,కంది, తీగజాతులు,ఆకు కూరగాయలు మొదలగునవి వేసుకోవడం వలన ప్రధాన పంట ఆదాయంతో పాటు,అంతర పంటలు ఆదాయం కూడా అదనంగా రైతులకు లభిస్తుందన్నారు.శ్రీ రాగి వేసుకోవడం వలన తక్కువ ఖర్చుతో సంపూర్ణ పోషకాలు లభ్యమవుతాయి అన్నారు.రైతులు ఏడాది పొడవునా భూమిని కప్పి ఉంచే విధంగా పలు పంటలు, మిశ్రమ పంటలు వేసుకోవడం వలన మొక్కలలో వైవిధ్యం పెంపొందించడంతోపాటు పర్యావరణాన్ని కాపాడడం,మిత్ర పురుగులు వృద్ధి చెందడం జరుగుతుందన్నారు.ఈ విధంగా చేయడం వలన నిరంతర పంటలు,రైతులకు మంచి ఆదాయం సాధించడానికి అవకాశం కలుగుతుందన్నారు.ప్రతి రైతు కిచెన్ గార్డెన్లు వేసుకోవడం వలన కుటుంబ ఆహార భద్రత సాధించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతుల భీమారావు,సీతారాం,కో-ఆర్డినేటర్,ఎం.గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.



# పవన్ మినిస్ట్రీ.. చంద్రబాబు ఆగమేఘాలపై నిర్ణయం!



**హైదరాబాద్ పెన్ పవర్:** టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు తాజాగా కీలక నిర్ణయం తీసుకున్నారు. తమ్ముడు తన వాడే అయినా.. ధర్మం పాటించా లన్నట్టుగా.. సొంత పార్టీ ఎమ్మెల్యేనే అయినా.. ఆరోపణలు వచ్చాక ఉపేక్షించరాదన్న సూత్రాన్నే చంద్రబాబు తాజాగా పాటించా రు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి.. స్థానిక అటవీ సిబ్బందిపై దాడి చేసినట్టు ఆరోపణలు రావడం, ద్వితీయ శ్రేణి అటవీ అధికారి ఒకరు నేరుగా మీడియా ముందుకు వచ్చి ఎమ్మెల్యే వ్యవహారాన్ని వివరించడంతో సీఎం చంద్రబాబు హుటాహుటిన స్పందించారు. తన పార్టీనేతే అయినా.. ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేసు కూడా నమోదు చేయాలని పోలీసులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

**ఎందుకింత సీరియస్!**

సాధారణంగా ఇటీవల కాలంలో టీడీపీ ఎమ్మెల్యేల తీరుపై విమర్శలు వస్తున్నాయి. ఒక్కొక్కరు ఒక్కొక్క టైపులో వివాదాలకు సెంటర్లుగా మారుతున్నారు. అయితే.. వారి విషయంలో చంద్రబాబు ఇంత స్పీడుగా రియాక్ట్ కాలేదు. సాధారణంగా ఎప్పుడూ చేసే హెచ్చరికలు, ఎప్పుడూ ఇచ్చే వార్నింగులే ఇచ్చారు. కానీ, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి విషయానికి వస్తే.. మా త్రం విభిన్నంగా రియాక్ట్ అయ్యారు. కేసు నమోదు చేయాలని.. పోలీసులను ఆదేశించడంతోపాటు.. పార్టీ రాష్ట్ర చీఫ్ పల్లా శ్రీనివా సరావు సహా.. జిల్లా స్థాయి నాయకత్వాన్ని నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. పార్టీకి నష్టం కలిగించే పనులు, ప్రభుత్వానికి మచ్చకలిగించే వ్యవహారాలు చేస్తే ఊరుకునేది లేదన్నారు.

అయితే.. చంద్రబాబు ఇంత వేగంగా స్పందించడం వెనుక.. వేరే కారణం కూడా ఉందని పరిశీలకులు చెబుతున్నారు. ప్రస్తుతం అటవీ శాఖ మంత్రిగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన శాఖకు చెందిన ఉద్యోగులపై టీడీపీ ఎమ్మెల్యే దాడి చేయడాన్ని చంద్రబాబు సీరియస్‌గా తీసుకున్నారు. ఈ విషయంలో తాను ఉపేక్షిస్తే.. రాజకీయంగా ఇది వివాదంగా మారే అవకాశం ఉందని అంచనా వేసుకున్నారు. అదే జరిగితే.. పవన్ కల్యాణ్ సమాధానం చెప్పాల్సి వచ్చే ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో తానే నేరుగా జోక్యం చేసుకుంటే సమస్య వెంటనే పరిష్కారం అవుతుందన్న భావనతోనే చంద్రబాబు ఇంత స్పీడ్‌గా రియాక్టరయ్యారన్న వాదన వినిపిస్తోంది.

ఇలా చేయడం ద్వారా కూటమి మిత్రపక్షాల నాయకుల్లోనూ భరోసానింపినట్టు అవుతుందని కూడా చంద్రబాబు భావించి ఉంటారని పరిశీలకులు చెబుతున్నారు. ఏదేమైనా.. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితిలో.. వరుస వివాదాలు తెరమీదికి వస్తున్న క్రమంలో చంద్రబాబు తీసుకున్న నిర్ణయం.. సొంత ఎమ్మెల్యేనే అయినా.. కేసుకు ఆమోదించడం వంటివి మంచి పరిణామాలని భావిస్తున్నారు.

# చీరలు మడతేసుకోవడం కాదు.... శ్రీకాకుళం జిల్లా రాజకీయాలను కూడా మడతేస్తా!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉమ్మడి శ్రీకాకుళం రాజకీయాల్లో మరోసారి సామాజిక ఆధిపత్యం వర్సెస్ రాజకీయ ఆధిపత్యం అన్నట్లుగా భీకర పోరుకు రంగం సిద్ధం అవుతోంది. ఈ జిల్లాలో రాజకీయ పెత్తనం అంతా బీసీలదే. అయితే ఇందులో కూడా బలమైన సామాజిక వర్గాల మధ్య పోరాటం అలా సాగుతూనే ఉంటుంది. పార్టీలు వేరు అయినా సామాజిక వర్గాల దగ్గరకు వచ్చేసరికి వాటికి అతీతంగా కలసి ముందుకు సాగడం ఈ జిల్లా ప్రత్యేకత. ఇది బహిరంగ రహస్యమే. ఎవరు ఏ పార్టీలో ఉన్నా తమ వారు గెలవాలని ఆరాటపడతారు అంటారు. ఈ సంగతి ఆయా పార్టీల అధినాయకత్వాలకు సైతం తెలుసు. అయినా ఇక్కడ అంతలా రాజకీయాల్లో పెనవేసుకుని పోయిన సామాజిక ఆధిపత్యాన్ని ఎవరూ వేరు చేసి చూడలేని పరిస్థితి ఏర్పడింది.

**దువ్వాడ చీరలు మడతేయరుట :**

వైసీపీలో ఎంతో కీలకంగా వ్యవహరించి దువ్వాడ శ్రీనివాస్ కి ఎమ్మెల్సీ పదవి కూడా ఇచ్చి జగన్ గౌరవించారు. అయితే ఆయన రెండవ పెళ్ళి వ్యవహారం మీడియాలో సంచలనం కావడంతో దాని మీద పార్టీ ఇబ్బందులు పడుతుందని భావించి కొంతకాలం క్రితం ఆయనను వైసీపీ నుంచి సస్పెండ్ చేశారు. నాటి నుంచి రాజకీయ ఊసు తగ్గించి తన సొంత వ్యాపారాల మీదనే దువ్వాడ దృష్టి సారించారు. ఈ క్రమంలో ఆయన హైదరాబాద్ లో ఒక చీరల వ్యాపారం కూడా ప్రారంభించారు. అయితే లేటెస్ట్ గా ఆయన శ్రీకాకుళం రాజకీయాల్లోకి మళ్ళీ వచ్చారు. చీరలు మడతేసుకోవడం కాదు అవసరం అయితే శ్రీకాకుళం జిల్లా రాజకీయాలను కూడా మడతేస్తానని కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు.

**కూనకు అనూహ్య మద్దతు :**

తెలుగుదేశం పార్టీలో ఉన్న ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ కి దువ్వాడ శ్రీనివాస్ అనూహ్యంగా మద్దతు ఇచ్చారు. కూన ఇటీవల ఒక వివాదంలో ఇరుక్కున్నారు అయితే దాని వెనక టీడీపీలో మంత్రి అచ్చెన్నాయుడు, వైసీపీలో మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్ ఉన్నారని కొత్త విషయం చెప్పారు దువ్వాడ శ్రీనివాస్. ఈ ఇద్దరూ కలిసి కూన రవికుమార్ రాజకీయ జీవితాన్ని నాశనం చేయాలని చూస్తున్నారు అని ఆయన హాట్ కామెంట్స్ చేశారు. కూన ఒంటరి వారు కాదని తాను ఆయనకు అండగా ఉంటాను అని ఫుల్ సపోర్ట్ ప్రకటించారు.

**అటు అలా ఇటు ఇలా :**

ఈ అచ్చెన్న ధర్మాన ఒకే సామాజిక వర్గం. ఇక్కడ కూన రవికుమార్ దువ్వాడ ఒక సామాజిక వర్గం. మరి రాజకీయంగా పార్టీలు వేరు అయినా ఈ పొత్తు ఏమిటి అంటే మా సిక్కోలులో ఇలాగే ఉంటుంది అని అంటారు. దువ్వాడ శ్రీనివాస్ విషయం తీసుకుంటే ఆయన అనుకున్నది చేసే విషయంలో ఎందాకైనా వెళ్తారు అని చెబుతారు. ఆయనది అంతా ఫైర్ బ్రాండ్ పాలిటిక్స్. ఆయన నిత్య పోరాట యోధుడు. రెండు దశాబ్దాలుగా ఆయన రాజకీయ జీవితం అలాగే సాగుతోంది. ఇక ఆయన ఇపుడు స్వతంత్రుడు. అందుకే వైసీపీ నుంచి వచ్చిన ఎమ్మెల్సీ పదవిలో ఉంటూ ఇపుడు ఒక్కసారిగా శ్రీకాకుళం జిల్లా రాజకీయాల్లో హైలెట్ కావాలని చూస్తున్నారు.

**కూనకు మంత్రి పదవి అంటూ :**

శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలసకు చెందిన కూన రవికుమార్ కి మంత్రి పదవి తొందరలో వస్తుందని దువ్వాడ శ్రీనివాస్ చెబుతున్నారు. అందువల్లనే ఆయన చుట్టూ రాజకీయం సాగుతోంది అని ఆయన ఆరోపిస్తున్నారు. ఇక దువ్వాడ విషయం తీసుకుంటే అయితే జనసేన లేకపోతే టీడీపీలో చేరుతారు అని గతంలో ప్రచారం సాగింది. ఇపుడు ఆయన కూనకు మద్దతుగా రావడంతో టీడీపీ వైపు ఆయన చూపు ఉందని అంటున్నారు. ఒక వేళ ఆయన చెబుతున్నట్లుగా కూన రవికుమార్ మంత్రి అయితే దువ్వాడ కచ్చితంగా టీడీపీలో చేరుతారు అని అంటున్నారు.

మొత్తానికి తన రాజకీయ జీవిత పర్యంతం తీవ్రంగా వ్యతిరేకించే దువ్వాడ శ్రీనివాస్ ఇపుడు కూన విషయంలో అచ్చెన్నాయుడునే గట్టిగా టార్గెట్ చేస్తున్నారు అలాగే వైసీపీలో తనకు పడని ధర్మాన ఫ్యామిలీని ముందుకు తెస్తున్నారు అని అంటున్నారు. మరి దువ్వాడ శ్రీనివాస్ సిక్కోలు రాజకీయాల్లో లెక్కలు తేలుస్తారా అన్నదే ఇపుడు చర్చగా ఉంది.

# చైనాతో డీల్.. నేపాల్ అభ్యంతరం.. హక్కే లేదన్న భారత్



**హైదరాబాద్ పెన్ పవర్:** సరిహద్దు వివాదం కారణంగా భారత్–చైనా దేశాలు తిరిగి వాణిజ్యాన్ని ప్రారంభించడంపై నేపాల్ తన అభ్యంతరాన్ని తెలియజేసింది. ముఖ్యంగా లిపులేఖ్ ప్రాంతంపై ఉన్న వివాదం నేపాల్, భారత్ మధ్య ఉద్రిక్తతలకు దారి తీసింది. దీనికి సంబంధించి ఇరుదేశాల వాదనలు, వివాదానికి సంబంధించిన అంశాలు హాట్ టాపిక్ గా మారాయి..

**నేపాల్ అభ్యంతరం వెనుక ఉన్న కారణాలు**

భారత్, చైనా మధ్య లిపులేఖ్ మార్గం ద్వారా వాణిజ్యం పునఃప్రారంభం అవుతుందని ప్రకటించగానే నేపాల్ తీవ్రంగా స్పందించింది. నేపాల్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకారం, మహాకాళి నదికి తూర్పున ఉన్న లింపియాధుర, లిపులేఖ్, కాలాపానీ ప్రాంతాలు తమ భూభాగాలని పేర్కొంది. ఈ ప్రాంతాలు నేపాల్ ప్రభుత్వం 2020లో విడుదల చేసిన కొత్త రాజకీయ మ్యాప్‌లో ఉన్నాయని కూడా నేపాల్ వెల్లడించింది. ఈ వివాదాన్ని దౌత్యపరమైన చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని నేపాల్ చైనాకు, భారత్‌కు స్పష్టం చేసింది.

**భారత్ ప్రతిస్పందన**

లిపులేఖ్ మార్గం ద్వారా వాణిజ్యం 1954 నుంచే సాగుతోందని భారత్ పేర్కొంది. ఈ ప్రాంతాలపై చారిత్రక ఆధారాలు తమకు అనుకూలంగా ఉన్నాయని, సరిహద్దులను కృత్రిమంగా మార్చడానికి జరిగే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని భారత్ స్పష్టం చేసింది. అయితే, సమస్యల పరిష్కారానికి దౌత్య చర్చలకు భారత్ సిద్ధంగా ఉందని కూడా తెలిపింది.

**వివాదానికి నేపథ్యం**

ఈ వివాదానికి ప్రధాన కారణం 2020లో నేపాల్ ప్రభుత్వం ఒక కొత్త రాజకీయ మ్యాప్‌ను విడుదల చేయడమే. ఆ మ్యాప్‌లో లిపులేఖ్, కాలాపానీ, లింపియాధుర ప్రాంతాలను నేపాల్ తమ భూభాగాలుగా చూపించింది. నేపాల్ పార్లమెంట్ ఈ మ్యాప్‌ను ఆమోదించగా భారత్ దీనిని తీవ్రంగా వ్యతిరేకించింది. అయితే నేపాల్ మాత్రం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోలేదు. ఈ కారణంగానే ఇరు దేశాల మధ్య సరిహద్దు సమస్య మరింత సంక్లిష్టంగా మారింది.

**చైనా, భారత్ మధ్య చర్చలు**

ఇటీవల చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ భారత్ పర్యటనకు వచ్చినప్పుడు, భారత ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌లతో సమావేశమయ్యారు. ఈ చర్చల్లో లిపులేఖ్, షిప్కి లా, నాథు లా మార్గాల ద్వారా వాణిజ్యాన్ని తిరిగి ప్రారంభించాలని ఇరుదేశాలు అంగీకరించాయి. ఈ నిర్ణయమే నేపాల్‌లో వ్యతిరేకతకు కారణమైంది.భారత్, చైనా మధ్య వాణిజ్య సంబంధాలు తిరిగి మొదలవుతున్నా, లిపులేఖ్ వివాదం వల్ల భారత్, నేపాల్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించడానికి దౌత్య చర్చలు మాత్రమే మార్గం. లేకపోతే, ఈ వివాదం దక్షిణాసియాలో కొత్త రాజకీయ సమస్యలకు దారితీసే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# 30 రోజుల జైలు బిల్లు: చంద్రబాబు నితీష్ కోసమేనట



**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఒక రోజులో ముగుస్తాయనగా ఒక కీలక బిల్లుని సభ ముందుకు తెచ్చింది. బుధవారం ఆ బిల్లుని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రవేశపెట్టారు. ఈ బిల్లు రాజ్యాంగ సవరణ 130 గా చేస్తూ రూపొందించనున్నారు. ఈ బిల్లు ప్రకారం ఎవరి మీద అయినా అయిదేళ్లకు మించి తీవ్ర నేరాల మీద శిక్షలు పడి వారు వరసగా 30 రోజులు జైలు జీవితం అనుభవిస్తే కనుక వారి పదవి ఆటోమేటిక్ గా రద్దు అవుతుంది. ఇది ప్రధాని ముఖ్యమంత్రి మంత్రులతో సహా వర్తిస్తుంది ఇది వివాదాస్పద బిల్లు అని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఏకంగా ప్రభుత్వం తీరు మీదనే నిప్పులు చెరుగుతున్నాయి.

**బాబు నితీష్ టార్గెట్ :**

ఈ వివాదాస్పద బిల్లుని పార్లమెంట్ ముందుకు హడావిడిగా తీసుకుని రావడానికి కారణం బీహార్ సీఎం నితీష్ కుమార్, ఏపీ సీఎం చంద్రబాబు అని కాంగ్రెస్ సహా విపక్షాలు ఆరోపించాయి. కాంగ్రెస్ సీనియర్ ఎంపీ కేసీ వేణుగోపాల్ లోక్ సభలో గురువారం ఈ బిల్లు మీద మాట్లాడుతూ బీజేపీ ఒక పథకం ప్రకారమే బిల్లు తెచ్చిందని ఆరోపించారు. తమ మిత్రుల మీదనే ప్రయోగించాలని అనుకుంటోందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. విపక్ష పార్టీలకు చెందిన వారిని సైతం కట్టడి చేయాలని ఈ బిల్లుని బీజేపీ తెచ్చిందని లోక్ సభలో కీలక వ్యాఖ్యలే చేశారు. అయితే దానిని బీజేపీ ఎంపీలు అంతకంటే తీవ్రంగా ఖండించారు. ఇది పూర్తిగా తప్పుడు ఆరోపణ అని వారు చెప్పారు.

**ఆర్జేడీ సైతం అలా :**

ఇక బీహార్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత ఆర్జేడీకి చెందిన ముఖ్య నాయకుడు తేజస్వి యాదవ్ సైతం బీజేపీ తెచ్చిన 30 రోజుల్లో జైలు బిల్లు మీద తీవ్రంగా మండిపడ్డారు. మిత్రులను తన చెప్పుచేతలలో ఉంచుకునేందుకే ఈ బిల్లు అన్నారు. బీహార్ తో పాటు ఆంధ్రప్రదేశ్ లోని మంత్రులు ముఖ్యమంత్రులా బెదిరించి వేధించేందుకే ఈ బిల్లుని కేంద్రం ఒక వ్యూహం ప్రకారం తెచ్చింది అని తేజస్వి యాదవ్ దుయ్యబెట్టారు. దీనికి లాజిక్ పాయింట్ ని కూడా ఆయన చెప్పారు.

**లాజిక్ అదేనట :**

నితీష్ చంద్రబాబు లేకుండా కేంద్రంలో ఎండీయే ప్రభుత్వం ఉండదని అందువల్ల ఈ ఇద్దరినీ ఏదో విధంగా తమ అదుపులో ఉంచుకునేందుకు ఈ బిల్లుని తెచ్చారని అన్నారు. లోక్ సభలో బీజేపీకి మెజారిటీ లేదని అందుకే వ్యూహాత్మకంగా ఇలా చేశారు అని తేజస్వి యాదవ్ అంటున్నారు. ఇది బీహార్ ఎన్నికల ముందు కేంద్రం ఇస్తున్న సందేశంగా కూడా ఆయన అభివర్ణించారు. మనీ లాండరింగ్ కేసులలో నిందితుల పిటిషన్లను ఈడీ కోర్టు కొట్టేస్తే వారిని జైలుకు పంపంచి పదవుల నుంచి తప్పించే వ్యూహం ఉందని కూడా ఆయన ఆరోపించారు.

**బిల్లు జేపీసీకి :**


మరో వైపు చూస్తే బిల్లుని పార్లమెంటరీ సంయుక్త కమిటీ పరిశీలనకు పంపించాలని లోక్ సభలో నిర్ణయం తీసుకున్నారు. అయినా ఈ బిల్లు మీద అయితే విపక్షాల ఆగ్రహం విమర్శలు ఏ మాత్రం ఆగడం లేదు. ఈ బిల్లు వల్ల ఎవరిని అయినా టార్గెట్ చేయాలనుకుంటే ఇట్టే చేయవచ్చు అని అంటున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి విఘాతం అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఈ విషయంలో బీజేపీ ఆలోచనలను ప్రజాస్వామ్యవాదులు ఎవరూ సమర్ధించరని అంటున్నారు.మొత్తంగా చూస్తే ఈ బిల్లు జేపీసీ ముందుకు వెళ్ళి అక్కడ అన్ని పార్టీల సభ్యుల సలహాలతో సూచనలతో తుది బిల్లుగా వస్తుందని అమిత్ షా ఇప్పటికే లోక్ సభకు చెప్పారు. అయితే ఈ బిల్లు విషయంలో మాత్రం విపక్షం ఎందుకో బీజేపీని అనుమానిస్తోంది. పైగా నితీష్ బాబు ఈ ఇద్దరే టార్గెట్ అని అంటోంది. దాంతో ఎన్డీయే రాజకీయం కూడా రసకందాయంలో పడినట్లు అవుతోంది. ముందు ముందు ఈ బిల్లే జాతీయ స్థాయిలో చర్చకు ఆస్కారం ఇచ్చేలా ఉంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో కేంద్రం బిల్లు ఉద్దేశ్యాలను ఏ విధంగా సమర్ధించుకుంటుందో.

# మియాపూర్‌లో రహస్య మరణాలు..



**హైదరాబాద్ పెన్ పవర్:** ఒక ప్రశాంతమైన వీధి%ౌ%నిశ్శబ్దం ఆవరించి ఉంది. అక్కడ ఓ ఇంటి తలుపు తట్టగా స్పందన లేదు. కాసేపటికి లోపల కనిపించిన దృశ్యం అంతా కలచివేసింది. మియాపూర్ మక్త మహబూబ్‌పేట కాలనీలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు అనుమానాస్పద పరిస్థితుల్లో మృతిచెందటం స్థానికులను షాక్‌కు గురిచేసింది. ఆ ఇల్లు లోపల విస్తరించిన నిశ్శబ్దం ఒక్కసారిగా భయంకర వాస్తవాన్ని బయటపెట్టింది.కుటుంబ పెద్ద ఉప్పరి లక్ష్మయ్య (60), ఆయన భార్య వెంకటమ్మ (55), కుమార్తె కవిత (24), అల్లుడు అనిల్ (32), రెండు ఏళ్ల చిన్నారి అప్పు %-% అందరూ నిర్జీవంగా పడివుండటం చూసి ఆరా తీయడానికి వచ్చినవారు దిగ్భ్రాంతికి గురయ్యారు.సమాచారం అందుకున్న మియాపూర్ పోలీసులు తక్షణమే క్లూస్ టీమ్‌తో చేరుకున్నారు. ప్రతి మూలను జాగ్రత్తగా పరిశీలిస్తూ ఆధారాలు సేకరించారు. కానీ ఒక్క ప్రశ్న మాత్రం వారిని వెంటాడుతోంది %-% ఇది ఆత్మహత్యా? లేక పక్కా హత్యా? పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం పంపించారు. మరణానికి గల నిజమైన కారణం ఇంకా బయటపడలేదు. అయితే ఆ ఇంటి గోడల మధ్య నడిచిన చివరి క్షణాలు ఎలాంటి వైనమో అనుమానాలు మరింతగా రేకెత్తిస్తున్నాయి.ఇలాంటి సంఘటనలు గతంలోనూ చోటుచేసుకున్నాయి. 2025 జనవరిలో బెంగళూరులో టెకీ అనూప్‌కుమార్, భార్య రాఖీ, ఇద్దరు చిన్నారులు అనుమానాస్పదంగా మృతిచెందిన ఘటన గుర్తు వస్తోంది. ఆ ఇంటి సహాయకుడు తలుపు తట్టగా లోపల ఎలాంటి స్పందన రాకపోవడంతో బయటపడిన ఆ మర్మకథ అప్పుడు దేశాన్ని కుదిపేసింది. ఇప్పుడీ మియాపూర్ ఘటన వెనక ఉన్న నిజం ఏమిటి? కుటుంబం ఒకేసారి ప్రాణాలు తీసుకున్నదా? లేక మరెవరైనా ఈ నేరాన్ని దాచిపెట్టారా? పోలీసుల దర్యాప్తుతోనే ఆ ఇంటి నిశ్శబ్దం వెనక దాగిన రహస్యాలు వెలుగులోకి రానున్నాయి.

# శ్రీశైలం ఎమ్మెల్యేపై సీరియస్ సెక్షన్లు.. నేరం నిరూపితమైతే పదేళ్ల జైలు!



**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీశైలం టీడీపీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డిపై పోలీసులు తీవ్రమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. అటవీ సిబ్బందిపై దాడి చేసిన ఎమ్మెల్యే తీరును ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఖండించారు. ముఖ్యమైన నేతలు ఇద్దరూ ఎమ్మెల్యేపై కేసులు నమోదు చేయాలని ఆదేశించడంతో పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కల్పించడం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద ఎమ్మెల్యే, ఆయన అనుచరులపై కేసులు నమోదు చేశారు. ఈ కేసుల్లో అరెస్టు అయితే అంతవేగం బెయిలు కూడా లభించే అవకాశాలు లేవని అంటున్నారు. అదే సమయంలో నేరం రుజువైతే నిందితులకు గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్ష పడే అవకాశాలు ఉన్నాయని న్యాయవాద వర్గాలు చెబుతున్నాయి.

ఈ నెల 19న శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అటవీశాఖ సిబ్బందిపై దాడి చేసినట్లు సీసీ టీవీ ఫుటేజీ బయటకు వచ్చింది. ఫారెస్టు చెక్ పోస్టులో ఎమ్మెల్యే వాహనానికి అనుమతి ఇవ్వలేదని, పిలవగానే సిబ్బంది ఎమ్మెల్యే వద్దకు రాలేదన్న కారణంతో ఎమ్మెల్యే, ఆయన అనుచరులు ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అవ్వగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెంటనే స్పందించారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డిని మందలించి, చెక్ పోస్టు వద్ద ఏం జరిగిందో సవివరంగా నివేదిక ఇవ్వాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. అదే సమయంలో ఉద్యోగులపై దాడిని ఖండించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎమ్మెల్యేపై చర్యలకు ఆదేశించారు.

ప్రభుత్వంలోని ఇద్దరు ముఖ్యనేతలు ఎమ్మెల్యే తీరుపై ఆగ్రహంగా ఉండటంతో పోలీసులు వెనువెంటనే కేసులు నమోదు చేశారు. సీసీ ఫుటేజీ సేకరించి ఎమ్మెల్యే అరెస్టుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఘటనతో రాజకీయ నాయకులు, పదవుల్లో ఉన్న ప్రజాప్రతినిధులు చట్టానికి అతీతులు కాదని ప్రభుత్వం సంకేతాలిస్తోందని అంటున్నారు. మరోవైపు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి కారణంగా ప్రభుత్వం చిక్కుల్లో పడిందని టీడీపీ, జనసేన కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తొలి నుంచి ఎమ్మెల్యే వైఖరి వివాదాస్పదంగా ఉందని ప్రభుత్వ పెద్దలకు ఫిర్యాదు చేస్తున్నారు. గత ఏడాది శ్రీశైలం నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన బుడ్డా రాజశేఖరరెడ్డి పలు వివాదాల్లో చిక్కుకున్నట్లు కథనాలు వినిపిస్తున్నాయి. ఈ ఏడాది జులై 5న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డిపై బుడ్డా అనుచరులు దాడి చేశారు. అదే సందర్భంలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరిని చుట్టుముట్టి ఘెరావ్ చేశారు. ఆ ఇద్దరితో విభేదాలు కారణంగా బుడ్డా అనుచరులు దురుసుగా వ్యవహరించారని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే అది టీడీపీ అంతర్గత సమస్యగా అందరూ తేలిగ్గా తీసుకున్నారు. పార్టీ కూడా ఇరువర్గాలతో మాట్లాడి సర్దుకుపోవాలని సూచించి వదిలేసింది. కానీ, ఇప్పుడు బుడ్డా అనుచరులు ఏకంగా ప్రభుత్వ సిబ్బందిపైనే దాడి చేయడం మంచి ప్రభుత్వంగా చెప్పుకునే కూటమి పెద్దలకు ఇరకాటంలో పెట్టిందని అంటున్నారు. అందుకే ఆఘమేఘాలపై బుడ్డాపై కేసులు నమోదుకు ఆదేశించినట్లు చెబుతున్నారు.

# కోర్టు ఏం చెబుతుందో చూద్దాం: కేసీఆర్‌పై సీఎం రేవంత్



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవహారశైలిని నిశితంగా గమనించాలని, ఆయన ఎలాంటి అడుగులు వేస్తున్నారు? ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారు? అనే విషయాలపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ పార్టీ లీగల్ టీంను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించినట్టు తెలిసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ ఇచ్చిన నివేదిక ను సవాల్ చేస్తూ.. మాజీ సీఎం హైకోర్టును ఆశ్రయించారు. కేసీఆర్ సహా.. అప్పటి జలవనరులశాఖ మంత్రి హరీష్‌రావులు ప్రత్యేకంగా వేర్వేరు పిటిషన్లు వేశారు. అసలు ఘోష్ కమిషనే రాంగ్ అన్నది పిటిషన్లలో వారు పేర్కొన్న కీలక విషయం.

ఈ పిటిషన్లను బుధవారం సాయంత్రం హైకోర్టులో దాఖలు చేయగా.. గురువారం ఉదయం రిజిస్ట్రీ వీటికి నెంబర్లు కేటాయించారు. అనంతరం.. సాయంత్రం ఈ పిటిషన్లపై హైకోర్టు గురువారం విచారణ చేపడుతుందని రిజిస్ట్రీ ప్రకటించారు. దీంతో ఈ వ్యవహారంపై నిశితంగా దృష్టి పెట్టాలని రేవంత్ రెడ్డి లీగల్ టీంకు సూచించినట్టు సమాచారం. "ఆయనకు ఉన్న స్వేచ్ఛ ఆయనకు ఉంటుంది. మీరు నిశితంగా గమనించండి. హైకోర్టు ఎలాంటి ఉత్తర్వులు ఇస్తుందో.. ఎలాంటి ఆదేశాలు చేస్తుందో.. అసలు ఏం చెబుతుందో కూడా వినండి. తర్వాత.. మనం ఒక నిర్ణయానికి వద్దాం." అని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పినట్టు సమాచారం.అయితే.. జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదికే కొట్టి వేయాలని మాజీ సీఎం కేసీఆర్ హైకోర్టును కోరడం గమనార్హం. తమ విజ్ఞాపనలు, విన్నపాలను పరిగణనలోకి తీసుకోకుండా.. రాజకీయ ప్రేరేపిత కుట్రలో భాగంగానే ఈ కమిషన్ విచారణ సాగిందన్నది ఆయన పేర్కొన్న విషయం. అంతకాదు.. విధానపరమైన నిర్ణయాలను సమీక్షించే అధికారం కోర్టులకు కూడా లేనప్పుడు.. కమిషన్‌కు ఎలా ఉంటుందని కూడా ప్రత్యేక ప్రశ్నను కేసీఆర్ లేవనెత్తారు. ఈ పరిణామాల క్రమంలో హైకోర్టు వ్యవహరించే తీరు, అసలు కమిషన్ రిపోర్టుపై ఎలాంటి నిర్ణయం వెలువరిస్తుంది..? అనేవి ఆసక్తిగా మారాయి.

**నిర్ణయం తేడా కొడితే!**

త్వరలోనే తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లోనే పీసీ ఘోష్ ఇచ్చిన నివేదికను సంక్షిప్తీకరించి 65 పేజీల్లో రూపొందించిన నివేదికను సభలో ప్రవేశపెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీనికి అన్నీ సమా యత్తం కూడా చేసుకుంటున్నారు. తద్వారా కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో వ్యవహరించిన తీరును సభాముఖంగానే తెలంగాణ సమాజానికి వివరించాలన్నది ఆయన ప్రయత్నం. అయితే.. ఇప్పుడు హైకోర్టులో అసలు కమిషన్ రిపోర్టునే రద్దు చేయాలని కేసీఆర్ ప్రధానంగా కోరడం.. దీనికి హైకోర్టు కనుక సానుకూలంగా స్పందిస్తే.. రేవంత్ నిర్ణయం తేడా కొడుతుంది. అయినప్పటికీ.. వేరే రూపంలో దీనిపై చర్చ పెట్టే దిశగా కూడా ప్రభుత్వం సమాయత్తం అవుతోంది.

# వీసా-గ్రీన్ కార్డ్ కోసం 'యాంటీ-అమెరికన్' టెస్ట్..భారతీయుల్లో ఆందోళన




**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా వీసా, గ్రీన్‌కార్డు దరఖాస్తుదారులకు ఇకపై కొత్త నిబంధనలు ఎదురుకానున్నాయి. డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం వలస విధానాలను మరింత కఠినతరం చేస్తూ కొత్తగా 'యాంటీ-అమెరికన్ టెస్ట్' పేరుతో ఒక నిబంధనను ప్రవేశపెట్టింది. దీని ప్రకారం వీసా లేదా గ్రీన్‌కార్డ్ కోసం దరఖాస్తు చేసే వ్యక్తులు అమెరికా వ్యతిరేక భావజాలం కలిగి ఉన్నారా లేదా అనే అంశాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తారు.

**సోషల్ మీడియా పోస్టులపై కఠిన నిఘా**

ఈ కొత్త విధానంలో భాగంగా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను నిశితంగా పరిశీలించాలని అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ అధికారులకు సూచించింది. సోషల్ మీడియాలో అమెరికా వ్యతిరేక పోస్టులు, వ్యాఖ్యలు లేదా ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నాయని అనుమానించినా దరఖాస్తును తిరస్కరించే అవకాశం ఉంది. ఈ "యాంటీ-అమెరికన్" కార్యకలాపాలు అభ్యర్థులపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. USCIS ప్రతినిధి మాథ్యూ ట్రాజెసర్ మాట్లాడుతూ "అమెరికా ప్రయోజనాలు ఈ దేశాన్ని ద్వేషించే వారికి ఇవ్వలేం. వలస ప్రయోజనాలు హక్కు కాదు, ప్రత్యేక అవకాశం మాత్రమే" అని స్పష్టం చేశారు. ఈ ప్రకటన అమెరికా వలస విధానాలపై ప్రభుత్వ వైఖరిని తెలియజేస్తుంది.

**భారతీయుల ఆందోళన**

ఈ కఠిన నిబంధనలు వేలాదిమంది భారతీయ విద్యార్థులు, ఐటీ నిపుణులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఇప్పటికే ఈ ఏడాది 6,000 మందికి పైగా విద్యార్థుల వీసాలను అమెరికా రద్దు చేసింది. దీనికి తోడు ఈ కొత్త నిబంధనలు భారతీయ దరఖాస్తుదారులపై మరింత ఒత్తిడి పెంచుతున్నాయి. ముఖ్యంగా సోషల్ మీడియాలో పెట్టే పోస్టుల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. అయితే ఈ విధానంపై విమర్శలు కూడా పెరుగుతున్నాయి. ఈ కఠిన నిబంధనల వల్ల అమెరికాకు రావాలనుకునే ప్రతిభావంతులైన విద్యార్థులు, నిపుణులు వెనకడుగు వేసే అవకాశం ఉందని విమర్శకులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే వీసా ఆంక్షలతో భయాందోళనలో ఉన్న అంతర్జాతీయ విద్యార్థులు, ఈ కొత్త 'యాంటీ-అమెరికన్' స్క్రీనింగ్‌తో మరింత ఆందోళన చెందుతున్నారు. ఇది అమెరికా ఆర్థిక వ్యవస్థకు, పరిశోధనలకు అవసరమైన మానవ వనరుల లభ్యతపై ప్రతికూల ప్రభావం చూపుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# 'ఫిక్స్‌డ్ టర్మ్ వీసా'.. అమెరికా కొత్త విద్యార్థి వీసాల నిబంధన



**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికాలో విదేశీ విద్యార్థులకు నిబంధనలు కఠినతరం చేసేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం మరోసారి ప్రయత్నాలు మొదలుపెట్టింది. గతంలో వలసలను నియంత్రించేందుకు తీసుకువచ్చిన అనేక నిర్ణయాల మాదిరిగానే, ఇప్పుడు విద్యార్థి వీసాలపై కూడా కొత్త ఆంక్షలు విధించాలని యోచిస్తోంది. అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ శాఖ ఇటీవల ఒక కీలక ప్రతిపాదనను ముందుకు తెచ్చింది. దీని ప్రకారం ప్రస్తుతం ఉన్న 'డ్యూరేషన్ ఆఫ్ స్టేటస్' విధానానికి బదులుగా విద్యార్థులకు 'ఫిక్స్‌డ్ టర్మ్ వీసా' విధానాన్ని అమలు చేయాలని ప్రతిపాదించింది.

**ప్రస్తుత విధానం: 'డ్యూరేషన్ ఆఫ్ స్టేటస్'**

ప్రస్తుతం అమలులో ఉన్న విధానం ప్రకారం, విద్యార్థులు F-1 వీసాపై అమెరికాకు వెళ్ళిన తర్వాత తమ కోర్సు పూర్తయ్యేంత వరకు చట్టబద్ధంగా అక్కడ ఉండవచ్చు. చదువు ఎంతకాలం సాగినా, కోర్సు పూర్తి అయ్యేంత వరకు వీసా గడువు గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. దీనివల్ల విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా తమ చదువుపై దృష్టి పెట్టగలుగుతున్నారు.

**కొత్త ప్రతిపాదనలో మార్పులు: 'ఫిక్స్‌డ్ టర్మ్ వీసా'**

కొత్త నిబంధనల ప్రకారం విద్యార్థి వీసాలకు ఒక నిర్దిష్ట గడువు ఉంటుంది. అంటే చదువు కొనసాగుతున్న మధ్యలోనే వీసా గడువు ముగిసిపోవచ్చు. ఈ సందర్భంలో విద్యార్థులు తమ వీసాను మధ్యలోనే పునరుద్ధరించుకోవాల్సి ఉంటుంది. ఈ విధానం వల్ల ముఖ్యంగా పీహెచ్‌డీ (%లాష్ట్రణ%).. పరిశోధన రంగాలలో ఉన్న విద్యార్థులకు తీవ్రమైన ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. థీసిస్ సమర్పణలో ఆలస్యం, ల్యాబ్ వర్క్ జాప్యం లేదా ఇతర అనుకోని పరిస్థితుల వల్ల చదువు ఎక్కువ కాలం పడితే, వీసా రెన్యూవల్ తప్పనిసరి అవుతుంది.

**భారతీయ విద్యార్థులపై ప్రభావం**

ప్రస్తుతం అమెరికాలో దాదాపు 4.2 లక్షల మంది భారతీయ విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ కొత్త ప్రతిపాదన వారిపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉంది. వీసా పునరుద్ధరణ కోసం అదనపు ఖర్చులు, సమయంతో పాటు, పత్రాల సమర్పణ వంటి ప్రక్రియలు చదువులో అంతరాయం కలిగించవచ్చు. ఇది విద్యార్థులకు ఆర్థికంగానూ భారంగా మారవచ్చు.

**గతంలోనూ జరిగిన ప్రయత్నం**

ఇలాంటి ప్రతిపాదనను ట్రంప్ ప్రభుత్వం 2020లోనే తీసుకురావడానికి ప్రయత్నించింది. అప్పుడు విద్యార్థి వీసాలకు గరిష్టంగా 2 నుంచి 4 సంవత్సరాల వరకు మాత్రమే గడువు పెట్టాలని భావించారు. కానీ, విద్యార్థులు మరియు విశ్వవిద్యాలయాల నుంచి వచ్చిన తీవ్ర వ్యతిరేకత కారణంగా ఈ ప్రతిపాదనను ఆపివేయాల్సి వచ్చింది.

**విద్యార్థులు ఏం చేయాలి?**

ఈ ప్రతిపాదన ఇంకా తుది నిర్ణయం కానప్పటికీ, విద్యార్థులు ముందుగానే సిద్ధంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. వీసా పునరుద్ధరణ ఖర్చులు.. సమయాన్ని తమ ఆర్థిక ప్రణాళికలో చేర్చుకోవాలి. చదువు ఆలస్యమయ్యే అవకాశాలపై తమ అకాడెమిక్ అడ్వైజర్లతో చర్చించి తగిన సలహాలు తీసుకోవాలి. పబ్లిక్ కామెంట్ ప్రాసెస్ లో పాల్గొని ఈ ప్రతిపాదనపై తమ అభిప్రాయాలను తెలియజేయాలి.

ఈ కఠినమైన వీసా

నిబంధనలు అమలులోకి వస్తే అమెరికా విద్యార్థుల గమ్యస్థానంగా కొనసాగుతుందా లేదా ఇతర దేశాల వైపు విద్యార్థులు మొగ్గు చూపుతారా అనేది వేచి చూడాలి.

# తమిళ రాజకీయాల్లో భారీ సంచలనం.. దళపతి విజయ్ సెన్సేషన్



**హైదరాబాద్ పెన్ పవర్:** తమిళ సూపర్ స్టార్, టీవీకే పార్టీ వ్యవస్థాపకుడు దళపతి విజయ్ కీలక ప్రకటన చేశారు. 2026లో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్న దళపతి విజయ్ తాను మధురై నుంచి పోటీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ రోజు అక్కడ నిర్వహించిన బహిరంగ సభ తమిళ రాజకీయాల్లో పెద్ద సంచలనంగా మారింది. లక్షల మంది అభిమానులు తరలిరావడతో మధురైలో టీవీకే సభ విజయవంతంమైనట్లు రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

వచ్చే అసెంబ్లీ ఎన్నికలు అధికార డీఎంకే పార్టీకి టీవీకే మధ్యే జరగనుందని ఆ పార్టీ అధిపతి విజయ్ ప్రకటించారు. దక్షిణ భారత్ లో అత్యధిక ప్రేక్షకాదరణ కలిగిన హీరోగా విజయ్ కు గుర్తింపు ఉంది. ఇక గత కొన్నేళ్లుగా తమిళనాడులో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న విజయ్.. గత ఏడాది సొంతంగా రాజకీయ పార్టీని ప్రారంభించారు. తమిళనాడులోని రెండు ప్రధాన రాజకీయ పక్షాలకు సమదూరం పాటిస్తూ తానే ఒక రాజకీయ శక్తిగా ఎదగాలని విజయ్ వ్యూహం రచిస్తున్నారు. దీంతో ఎప్పటికప్పుడు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తూ బలప్రదర్శనకు దిగుతున్నట్లు అభిప్రాయపడుతున్నారు.

ఈ నేపథ్యంలో గురువారం మధురైలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనూహ్యంగా లక్షల మంది జనం హాజరయ్యారు. ఎటు చూసినా అభిమానుల సందడితో సభా ప్రాంతం ఒక జన సముద్రాన్ని తలపించిందని చెబుతున్నారు. ఈ అభిమాన జనం ఓట్ల రూపం తీసుకుంటే విజయ్ ఒక బలమైన శక్తిగా ఆవిర్భవించడం ఖాయమంటూ విశ్లేషణలు వినిపిస్తున్నాయి. సభకు వచ్చిన జనాన్ని చూసి విజయ్ కూడా ఆశ్చర్యపోయినట్లు చెబుతున్నారు.

ఇక సభలో విజయ్ మాట్లాడుతూ, తమిళనాడులో అధికార డీఎంకే తన రాజకీయ విరోధిగా ప్రకటించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని భావజాల శత్రువుగా పరిగణిస్తున్నట్లు వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో డీఎంకేతోనే పోటీ అని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ప్రతి ఇంటి తలుపు తట్టి వచ్చే ఎన్నికల తర్వాత అధికారంలోకి వస్తానని ధీమా వ్యక్తం చేశారు. తనను ఎంతగా విమర్శిస్తే, అంతగా ఎదుగుతానని ప్రత్యర్థులను హెచ్చరించారు.

తమిళనాడులో ప్రధాన నగరమైన మధురై నుంచి తాను పోటీ చేయనున్నట్లు వెల్లడించిన విజయ్.. మధురై ఈస్ట్ నుంచి నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. కుల, మతాల తనకు ముఖ్యం కాదని, తమిళుడికే ప్రాధాన్యమిస్తానని తెలిపారు. బీజేపీతో చేతులు కలిపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ ముందు మనం ఎందుకు తల వంచాలని ప్రశ్నించారు. సీఎం స్టాలిన్ ఢిల్లీలో రహస్య సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. స్టాలిన్ పాలనలో మహిళలకు రక్షణ లేకపోయిందని ధ్వజమెత్తారు. కాగా, 2024లో టీవీకేను స్థాపించగా, తొలి బహిరంగ సభ గత ఏడాది విల్లుపురంలో నిర్వహించారు. తాజాగా నిర్వహించిన సభతో విజయ్ సరికొత్త రికార్డు నెలకొల్పారని అంటున్నారు.

# 2036 ఒలింపిక్స్ భారత్ లోనే?




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే క్రీడా టోర్నీల్లో రారాజు ఒలింపిక్స్. ప్రపంచ దేశాలన్ని పాల్గొనే ఈ భారీ కార్యక్రమాన్నినిర్వహించటం అంత తేలికైన విషయం కాదు. ఈ క్రీడా పండుగకు భారీ ఎత్తున పోటీ నెలకొని ఉంటుంది. దాదాపు పదేళ్లకు ముందే దీనికి సంబంధించిన కసరత్తు షురూ చేయాల్సి ఉంటుంది. ఇప్పటివరకు ఒలింపిక్స్ క్రీడల్ని నిర్వహించే అంశంపై పెద్దగా ఫోకస్ పెట్టని భారత సర్కారు.. గడిచిన కొంతకాలంగా ఈ అంశంపై ప్రత్యేక ఆసక్తిని ప్రదర్శిస్తోంది. ఇందుకు తగ్గట్లే అంతర్జాతీయంగా మద్దతు కోసం ప్రయత్నాలు చేస్తోంది.

ఈ క్రమంలో 2036లో గుజరాత్ రాష్ట్ర రాజధాని అహ్మదాబాద్ ప్రధాన కేంద్రంగా ఈ భారీ క్రీడల నిర్వహణ చేపట్టాలని మోడీ సర్కారు భావిస్తోంది. ఎన్డీయే ప్రభుత్వంలో అత్యంత కీలక స్థానాల్లో ఉన్న మోడీషాల స్వరాష్ట్రంలోనే ఒలింపిక్స్ వేడుకల్ని నిర్వహించేందుకు వీలుగా ప్రణాళికల్ని సిద్ధం చేస్తున్నారు. దీనికి సంబంధించిన బిడ్డింగ్ లోనూ ప్రభుత్వం పాలు పంచుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇలాంటి వేళ.. ఒక సానుకూల సందేశం భారత్ కు అందింది.

ఒలింపిక్స్ టోర్నీని రెండుసార్లు విజయవంతంగా నిర్వహించి.. ముచ్చటగా మూడోసారి నిర్వహించేందుకు వీలుగా ఏర్పాట్లు చేసుకుంటున్న ఆస్ట్రేలియా.. ఈ మెగా టోర్నీ నిర్వహణకు అవసరమైన సహాయ సహకారాల్ని భారత్ కు అందిస్తామని చెప్పటం ఆసక్తికరంగా మారింది.

2032 ఒలింపిక్స్ కు ఆస్ట్రేలియా వేదిక కానుంది. ఆ తర్వాత జరిగే ఒలింపిక్స్ క్రీడలు భారత్ కు వేదికగా మారితే.. దీనికి సంబంధించిన ఏ అంశంలో అయినా తమ సహాయ సహకారాల్ని అందించేందుకు తాము సిద్ధమని పేర్కొంది. భారీ క్రీడా సంగ్రామం నిర్వహణలో నమ్మకమైన భాగస్వామిగా ఉంటామన్న హామీ ఇచ్చిన ఆస్ట్రేలియా.. ఈ మేరకు రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత మెరుగవుతాయని భావిస్తోంది. ఆస్ట్రేలియా నుంచి వచ్చిన ఈ ప్రకటన నేపథ్యంలో 2036లో ఒలింపిక్స్ నిర్వహణకు మంచి మిత్రుడు అండ దొరికినట్లుగా చెప్పాలి. పెద్ద టోర్నీలు ఎలా నిర్వహించాలన్నది భారత్ కు తెలిసినప్పటికి.. ఒలింపిక్స్ అందుకు కాస్త భిన్నమైనదన్న విషయాన్ని మర్చిపోకూడదు.

ఏకంగా ఒలింపిక్స్ గ్రామాన్నే నిర్మించాల్సి ఉంటుంది. దీనికి తోడు స్టేడియం నిర్మాణం.. మార్కెటింగ్.. సెక్యూరిటీ.. టికెట్ల అమ్మకం.. క్రీడాకారుల సౌకర్యాలు ఇలా ఎన్నో అంశాలు ఉంటాయి. వీటి విషయంలో ఆస్ట్రేలియాకు ఉన్న అనుభవం ఎక్కువ. ఇక్కడే మరో అంశాన్ని ప్రస్తావించాలి. అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ క్రీడా స్టేడియం డిజైన్ నను ఆస్ట్రేలియా సంస్థే డిజైన్ చేసింది. ఈ నేపథ్యంలో పాత బంధం.. రానున్న రోజుల్లో ఒలింపిక్స్ నిర్వహణకు సాయం చేసే వీలు ఉంటుంది. తాజాగా వచ్చిన ఆస్ట్రేలియా ప్రకటన నేపథ్యంలో 2036లో అహ్మదాబాద్ వేదికగా ఒలింపిక్స్ జరిగే అవకాశాలు మరింత మెరుగు కావటమేకాదు.. ప్రభుత్వం ఈ అంశంలో ఎంత సీరియస్ గా ఉందన్న విసయం అర్థమవుతుందని చెప్పక తప్పదు

## ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్‌కు గ్రీన్ సిగ్నల్.. ద్వైపాక్షిక సిరీస్‌కు నో ఛాన్స్: క్రీడా మంత్రిత్వ శాఖ




**హైదరాబాద్ పెన్ పవర్:** యూఏఈ వేదికగా ఇండియా, పాకిస్థాన్ మధ్య ఆసియా కప్ మ్యాచ్ జరుగుతుందా లేదా అనే విషయంలో సస్పెన్స్ తొలగింది. పాకిస్తాన్‌తో జరిగే ద్వైపాక్షిక సిరీస్‌లకు భారత ప్రభుత్వం స్పష్టంగా నిరాకరించింది. అయితే ఆసియా కప్, ఐసీసీ టోర్నీల్లో పాకిస్థాన్ తో భారత్ మ్యాచ్ లు ఆడుతుందని స్పష్టం చేసింది. "ఒకరి దేశంలో జరిగే ద్వైపాక్షిక మ్యాచ్ ల విషయానికి వస్తే భారత జట్టు పాకిస్థాన్ కు వెళ్ళదు. అదే విధంగా పాకిస్థాన్ ఇండియాకు రావడానికి అనుమతి లేదు. అయితే బహుళ జట్లు ఆడే టోర్నీలో మాత్రం పాకిస్థాన్ తో ఇండియా ఆడుతుంది". అని క్రీడా మంత్రిత్వ శాఖ ప్రకటనలో తెలిపింది.

క్రికెట్ విషయానికొస్తే.. ఆతిథ్య దేశంతో సంబంధం లేకుండా రెండు జట్లు తటస్థ వేదికలలో ఆడేందుకు ఇండియా, పాకిస్థాన్ అంగీకరించాయి. దీని ప్రకారం యూఏఈలో ఆసియా కప్ జరగనుండడంతో ఒకరి దేశానికీ మరొకరు వెళ్లే అవసరం లేదు. రెండు జట్లు కూడా దుబాయ్ వేదికగా జరగబోయే తటస్థ వేదికపై ఆడడం కన్ఫర్మ్ అయిపోయింది. మొదటగా ఆసియా కప్ కు ఇండియా ఆతిధ్య మిచ్చిన ఆ తర్వాత యూఏఈకి మార్చబడింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో కూడా ఇండియా, పాకిస్థాన్ దుబాయ్ వేదికగా తలపడ్డాయి.

క్రికెట్‌లో ఇండియా - పాకిస్థాన్ మ్యాచ్ కు ఉండే క్రేజ్ వేరే. మరే మ్యాచుకు ఉండని ఆదరణ దాయాదుల పోరుకు ఉంటుంది. టెస్ట్, వన్డే, టీ20 ఫార్మాట్ ఏదైనా సరే.. ఇండియా, పాక్ జట్లు తలపడుతున్నాయంటే ఈ రెండు దేశాల క్రికెట్ ఫ్యాన్సే కాకుండా.. యావత్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ ప్రియులు ఈ మ్యాచ్ కోసం ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తుంటారు. ఇలాంటి పోరే మరికొన్ని రోజుల్లో జరగబోతుంది. సెప్టెంబర్ 14 న దుబాయ్ వేదికగా ఇండియా, పాకిస్థాన్ మధ్య ఆసియా కప్ జరగనుంది. రెండు జట్లు ఫైనల్ కు వస్తే మూడు మ్యాచ్ లు చూసే అవకాశం కలుగుతుంది. కొంతకాలంగా పహల్గాంలో మారణహోమం

సృష్టించినా కూడా పాకిస్తాన్?తో ఆసియా కప్?లో కూడా భారత్ ఆడకూడదనే డిమాండ్స్ రోజురోజుకు ఎక్కువ అవుతున్నాయి. పలువురు మాజీ క్రికెటర్లు ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పాకిస్తాన్?తో ఎక్కడ ఎప్పుడు పోటీ పడ్డ భారతే గెలుస్తుందని.. అందులో డౌటే లేదని.. కాకపోతే ఇటీవల ఇరుదేశాల చోటు చేసుకున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకుని ఆసియా కప్?లో పాక్?తో మ్యాచ్ ఆడొద్దని బీసీసీఐకి సూచిస్తున్నారు. వరల్డ్ ఛాంపియన్ షిప్ ఆఫ్ లెజెండ్స్ లీగ్ లో పాకిస్థాన్ ఛాంపియన్స్ పై ఇండియా ఛాంపియన్స్ రెండు మ్యాచ్ లు ఆడకుండా లీగ్ మధ్యలోనే వైదొలిగింది.

# గిల్‌కు ఎంత కష్టమొచ్చింది.. బిజీ షెడ్యూల్‌తో టీమిండియా కెప్టెన్‌కు వింత సమస్య



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ లో గిల్ వేగంగా దూసుకెళ్తున్నాడు. కోహ్లీ తర్వాత ఈ యువ బ్యాటర్ శకం మొదలైనట్టే కనిపిస్తోంది. ఇంగ్లాండ్ తో టెస్ట్ సిరీస్ లో కెప్టెన్ గా, బ్యాటర్ గా గిల్ అద్భుతంగా రాణించాడు. ఫ్యూచర్ లో అన్ని ఫార్మాట్లకు గిల్ కెప్టెన్ అని స్పష్టంగా తెలుస్తోంది. ఆసియా కప్ టీ20 జట్టుకు వైస్ కెప్టెన్ గా ప్రకటించడంతో ఏడాది తర్వాత అంతర్జాతీయ టీ20 మ్యాచ్ ఆడనున్నాడు. ఓ వైపు టెస్ట్ క్రికెట్ లో తొలి సిరీస్ లోనే సత్తా చాటడం.. వన్డేల్లో దాదాపు 60 యావరేజ్ తో టాప్ బ్యాటర్ గా దూసుకెళ్లడం.. టీ20 ఫార్మాట్ లో జరగనున్న ఆసియా కప్ కు వైస్ కెప్టెన్ కావడం ఒక్కసారిగా గిల్ టాక్ ఆఫ్ ది టౌన్ గా మారిపోయాడు. ప్రస్తుతం టీమిండియాలో మూడు ఫార్మాట్ లు ఆడుతున్న లిస్ట్ చూస్తే వారిలో ఇద్దరే ఉన్నారు. వారిలో ఒకరు ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా కాగా.. మరొకరు టెస్ట్ కెప్టెన్ శుభమాన్ గిల్. అక్షర్ పటేల్ ఉన్నప్పటికీ యత్నము విదేశీ టెస్టులకు ఎంపిక చేయరు. అన్ని ఫార్మాట్ లు ఆడడం గిల్ కు కాస్త ఇబ్బంది కలిగించే విషయమే. ఇదిలా ఉంటే ఆసియా కప్ సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు జరుగుతుంది. స్థాయికి తగ్గట్టుగా ఆడితే ఇండియా ఫైనల్ కు రావడం చాలా ఈజీ. ప్రస్తుతం భారత జట్టును ఓడించే ఆసియా దేశం లేనట్టే కనిపిస్తోంది. అయితే ఆసియా కప్ తర్వాత భారత జట్టు స్వదేశంలో వెస్టిండీస్ తో టెస్ట్ సిరీస్ ఆడుతుంది. అక్టోబర్ 2 నుంచి 14 వరకు ఇండియాలో రెండు టెస్ట్ మ్యాచ్ ల సిరీస్ ఆడాల్సి ఉంది. ఆసియా కప్ కు విండీస్ తో సిరీస్ కు మధ్య కేవలం మూడు రోజుల గ్యాప్ మాత్రమే ఉంది. గిల్ టెస్ట్ జట్టుకు కెప్టెన్ కావడంతో ఖచ్చితంగా సిరీస్ ఆడాలి. బుమ్రా ఆసియా కప్ ఆడినా ఆ తర్వాత జరగబోయే వెస్టిండీస్ సిరీస్ కు పనిభారాన్ని దృష్టిలో పెట్టుకొని రెస్ట్ ఇవ్వనున్నారు. కానీ గిల్ కు మాత్రం ఆ అవకాశం లేదు. సెప్టెంబర్ 28 న ఫైనల్ మ్యాచ్ ఆడితే 29న దుబాయి నుంచి భారత జట్టు ఇండియాకు వస్తుంది. 30న అహ్మదాబాద్ చేరుకోవాల్సి ఉంది. అక్టోబర్ 1న టెస్ట్ సిరీస్ కు సిద్ధమవ్వాలి. అక్టోబర్ 2 న తొలి టెస్ట్ ఆడాలి. అంటే గిల్ కు కనీసం ఇంటి దగ్గర ఒక్క రోజు కూడా ఉండే ఛాన్స్ లేదు. వెస్టిండీస్ తో భారత్ రెండు టెస్టులు ఆడనుంది. అక్టోబర్ 2 నుంచి 6 వరకు తొలి టెస్ట్ మ్యాచ్.. అక్టోబర్ 10 నుంచి 14 వరకు రెండో టెస్ట్ జరుగుతుంది. తొలి టెస్టుకు అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియం ఆతిథ్యమిస్తుంది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో రెండో టెస్ట్ జరుగుతుంది. మ్యాచ్ భారత కాలమాన ప్రకారం ఉదయం 9:30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. జడేజా, సుందర్, కుల్దీప్ యాదవ్ ఉండడంతో టీ20 జట్టులో ఉన్న అక్షర్ పటేల్ ను టెస్ట్ సిరీస్ కు ఎంపిక చేయకపోవచ్చు. మొత్తానికి బుమ్రా, అక్షర్ పటేల్ కు రెస్ట్ ఇచ్చే అవకాశాలు ఉన్నా గిల్ మాత్రం ఖచ్చితంగా ఆడాలి.

## అలాంటి ఆశ లేదు.. కనీసం ఇండియా స్క్వాడ్‌లో చోటివ్వండి: స్టార్ క్రికెటర్ తండ్రి ఆవేదన



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆసియా కప్ 2025 కోసం ప్రకటించిన టీమిండియా స్క్వాడ్ లో స్టార్ బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్ కు చోటు దక్కపోవడం దురదృష్టకరం. అయ్యర్ ను ఎంపిక చేయకపోవడంపై చాలానే విమర్శలు వచ్చాయి. ఐపీఎల్ 2025 సీజన్ లోపంజాబ్ కింగ్స్ తరపున 600 పైగా పరుగులు చేయడంతో కెప్టెన్సీలో సత్తా చాటి జట్టును ఫైనల్ కు చేర్చాడు. మిడిల్ ఆర్డర్ లో అత్యంత ప్రమాదకర బ్యాటర్. అయినప్పటికీ అయ్యర్ కు 15 మంది స్క్వాడ్ లో స్థానం దక్కలేదు. అయ్యర్ ను ఎంపిక చేయకపోవడంపై అతని తండ్రి ఆవేదన వ్యక్తం చేశాడు. తన కొడుకును పక్కన పెట్టినందుకు తీవ్ర నిరాశకు గురయ్యాడు.శ్రేయాస్ అయ్యర్ తండ్రి మాట్లాడుతూ.." శ్రేయస్ భారత టీ20 జట్టులోకి రావడానికి ఇంకా ఏమి చేయాలో నాకు తెలియడం లేదు. అతను ఢిల్లీ క్యాపిటల్స్ నుండి కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్ జట్ల తరపున నిలకడగా రాణించాడు. కెప్టెన్‌గా ఐపీఎల్‌లో అద్భుతంగా జట్టును నడిపిస్తున్నాడు. ప్రతి ఏడాది బెటర్ గా ఆడుతున్నాడు. 2024లో కేకేఆర్ జట్టుకు కెప్టెన్ గా ఐపీఎల్ టైటిల్ అందించాడు. ఈ ఏడాది పంజాబ్ ను ఫైనల్ కు చేర్చాడు. నేను అతన్ని ఇండియా కెప్టెన్‌గా చేయమని చెప్పడం లేదు. కనీసం జట్టులోకి అయినా అతన్ని ఎంపిక చేసుకోండి. జట్టు నుండి తొలగించినా.. అయ్యర్ తన ముఖంలో నిరాశ చూపించడు. ఇది తన అదృష్టమని.. అందుకు మనం ఏమీ చేయలేమని అంటాడు. ఎల్లప్పుడూ కూల్ గా ప్రశాంతంగా ఉంటాడు. శ్రేయాస్ ఎవరినీ నిందించడు కానీ లోపల సహజంగానే నిరాశ ఉంటుంది". అని అయ్యర్ తండ్రి తన అసంతృప్తి తెలిపాడు. శ్రేయస్ అయ్యర్‌ను ఎంపిక చేయకపోవడంపై స్పందించిన చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్.. ఎవరి ప్లేస్‌ను అతను భర్తీ చేస్తాడో చెప్పాలని ఎదురు ప్రశ్నించాడు. 'ఎవరి ప్లేస్‌లో శ్రేయస్‌ను తీసుకోవాలి. ఇందులో అతని తప్పు లేదు. మా తప్పు కూడా లేదు. ప్రస్తుతానికి 15 మందిని ఎంపిక చేయాలి. జట్టు అవసరాలను బట్టి ప్లేయర్లను తీసుకున్నాం. కాబట్టి అవకాశం కోసం శ్రేయస్ వేచి చూడాల్సిందే' అని చీఫ్ సెలెక్టర్ స్పష్టం చేశాడు.

అక్షర గౌడ ఫ్యాషన్ సీక్రెట్స్



# #King100.. టెన్షన్ తీరింది



అక్కినేని నాగార్జున వందో సినిమా కోసం అభిమానులు ఎప్పట్నుంచో ఎదురు చూస్తున్నారు. ఇదిగో అదిగో అంటున్నారు కానీ.. ఎంతకీ ఆ సినిమా మొదలు కావట్లేదు. మోహన్ రాజా సహా వేర్వేరు దర్శకుల పేర్లు తెరపైకి వచ్చాయి. పక్కకు వెళ్లిపోయాయి. చివరికి తమిళ దర్శకుడే అయిన రా.కార్తీక్ అనే యంగ్ టెక్నీషియన్‌తో నాగ్ జట్టు కట్టబోతున్నట్లు కొన్ని నెలల ముందే వార్తలు వచ్చాయి. కానీ ఇతనైనా ఖాయమేనా అని నాగ్ ఫ్యాన్స్ సందేహాలు వ్యక్తం చేశారు. కానీ నాగ్.. కార్తీక్‌తో ట్రావెల్ చేస్తున్న మాట వాస్తవమే అని తర్వాత క్లారిటీ వచ్చింది.

ఐతే కార్తీక్ తొలి సినిమా 'ఆకాశం' క్లాస్‌గా ఉంటుంది. అలాంటి సినిమా తీసిన దర్శకుడు నాగ్ వందో సినిమాను డైరెక్ట్ చేయడం ఏంటి అనుకున్నారు అభిమానులు. వందో సినిమా అంటే మాస్, యాక్షన్‌తో భారీగా ఉండాలన్నది వారి ఆశ. ఇదిలా ఉంటే.. తమిళ హిట్ మూవీ 'అయోత్తి'ని నాగ్‌తో కార్తీక్ రీమేక్ చేస్తున్నాడనే వార్తలు వారిలో మరింత గుబులు పుట్టించాయి. 'అయోత్తి' మంచి సినిమానే అయినా అందులో హీరోయిజం ఏమీ ఉండదు. మరీ సింపుల్ స్టోరీ. నాగ్ వందో సినిమాగా చేయాల్సిన కథ ఇది ఎంతమాత్రం కాదు. ఐతే నాగార్జున తాజాగా జగపతి బాబు నిర్వహిస్తున్న టీవీ షోలో పాల్గొని తన వందో సినిమా మీద క్లారిటీ ఇచ్చేశాడు. అభిమానుల టెన్షన్ తీర్చేశాడు. కార్తీక్‌తో తాను చేయబోయేది రీమేక్ కాదు, ఒరిజినల్ స్టోరీనే అని ఆయన సంకేతాలు ఇచ్చారు. అది గ్రాండియర్ ఉన్న సినిమా అని, భారీ యాక్షన్ ఉంటుందని.. దాంతో పాటే ఫ్యామిలీ డ్రామా, ఎమోషన్లూ ఉంటాయని స్పష్టం చేశాడు. దీంతో కార్తీక్ తన తొలి సినిమా తరహా కథతో నాగ్ దగ్గరికి రాలేదని.. అది రీమేక్ కూడా కాదని.. మైల్ స్టోన్ మూవీ స్థాయికి తగ్గట్లే భారీగానే ఏదో చేయబోతున్నారని అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. ఆగస్టు 29న నాగ్ పుట్టిన రోజు నాడు ఈ సినిమాను అధికారికంగా ప్రకటిస్తారని భావిస్తున్నారు. ఆ రోజు నాగ్ చేయబోయేది ఎలాంటి కథ అన్నది మరింత క్లారిటీ రావచ్చు.



అదితి మెరిసే చీర లుక్‌లో తలదాచుకుంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com